



# విజయభాను






విశాఖపట్నం, బుధవారం 04-07-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 280 పేజీలు : 8 వెల : 1 రూపాయి


# ఎస్వీఆర్ చిరంజీవి

- ఆయనలా సంభాషణలు పలికే వ్యక్తి లేరు
- ఎస్వీఆర్, ఎన్టీఆర్ చిరస్మరణీయులే
- సీఎం నారా చంద్రబాబు నాయుడు



ఏలూరు: తెలుగువారి చరిత్ర ఉన్నంత వరకు శాశ్వతంగా గుర్తు పెట్టుకొనే నటుడు దివంగత ఎస్వీ రంగారావు అని సీఎం చంద్రబాబు కీర్తించారు. పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు కలపర్రు టోల్‌గేటు సమీపంలోని వై జంక్షన్ వద్ద ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఎస్వీఆర్‌లా సంభాషణలు పలికించే వ్యక్తి గతంలో లేరని, రాబోయే కాలంలో ఉండబోరని అన్నారు. ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. ఆ మహానటుడి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం తన పూర్వ జన్మ సుకృతమని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు అందుకున్న నటుడు ఎస్వీ రంగారావు అని కొనియాడారు. ఆయన నటించిన అనేక చిత్రాల్లో తనదైన నటనా శైలితో తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఎస్వీ రంగారావు విగ్రహాన్ని ఆవిష్కరించిన ప్రాంతంలోనే మ్యూజియం ఏర్పాటు తరువాయి 2లో..

### ప్రజల దగ్గరకు వెళ్లి

# కరచాలనం.. సంభాషణ

## వాళ్లతో మాట్లాడుతుంటే చెప్పలేనంత బలం

## ప్రధాని నరేంద్ర మోదీ



దిల్లీ: ప్రజలు రోడ్డుకు ఇరువైపులా ఉండి నాకు అభివాదం చేస్తుంటే.. స్పందించకుండా ఉండటానికి నేనేమి షెహన్షాను కాను అని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. స్వరాజ్య అనే ఆన్‌లైన్ మ్యాగజైన్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. నేను ఎక్కడికైనా వెళ్లినప్పుడు చాలా మంది ప్రజలు నాకోసం వేచి చూస్తూ కనిపిస్తారు. చిన్నా పెద్దా అని తేడా లేకుండా రోడ్డుకు ఇరువైపులా నిలబడి చేతులు ఊపుతూ ఆనందంగా నాకోసం చూస్తుంటారు. నాకు స్వాగతం పలికేందుకు ఆసక్తి చూపిస్తారు. అటువంటి వాళ్లను చూస్తూ నేను కారు సీటులో కూర్చొని ఉండలేను. అందుకే వారి కోసం కారు దిగి వెళ్లి వాళ్లతో మాట్లాడతాను. వాళ్లతో ఉంటే నాకు తరువాయి 2లో..

# మంచు వర్షం..

- మానస సరోవర్ యాత్రికుల కష్టాలు
- స్పందించిన కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి సుష్మా స్వరాజ్
- యాత్రికులతో ఫోన్‌లో సంభాషించిన ఏపీ సీఎం

దిల్లీ: తీవ్రమైన మంచు వర్షం ప్రభావంతో వాతావరణం అనుకూలించక పోవడంతో మానస సరోవర్ యాత్రకు వెళ్లిన వేలాది మంది యాత్రికులు నేపాల్-చైనా సరిహద్దుల్లో చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. అందులో దాదాపు వెయ్యి మంది భారతీయ ప్రయాణికులు ఉన్నారు. వీరిలో తెలుగు రాష్ట్రాల వారితో పాటు కర్ణాటక, తమిళనాడు, ఇతర ప్రాంతాలకు చెందిన వారున్నారు. ఈ ఘటనపై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి సుష్మా స్వరాజ్ స్పందించారు. యాత్రికులకు అందించే సహాయక చర్యలను ఆమె పర్యవేక్షిస్తున్నారు. కాఠ్‌మాండూలోని భారత ఎంబసీ అక్కడి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది.

సిమికోట్‌లో 525 మంది, హిల్సాలో 550మంది, టిబెట్ వైపు మరో 500 మంది ప్రయాణికులు చిక్కుకుపోయారని విదేశాంగ శాఖ వెల్లడించింది. మానస సరోవర్ యాత్రలో చిక్కుకుపోయిన భారత యాత్రికులను కాపాడేందుకు నేపాల్ ప్రభుత్వాన్ని ఆర్మీ హెలికాప్టర్లు ఇవ్వాలని కోరామని విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్ ట్విటర్ ద్వారా వెల్లడించారు. సిమ్‌కోట్, నేపాల్ గంజ్



ప్రాంతాలకు నేపాల్‌లోని భారత ఎంబసీ కార్యాలయం తమ ప్రతినిధులను పంపిందని తెలిపారు. వారు తరువాయి 2లో..

# తితిదేకు హైకోర్టు నోటీసులు

## నగలమాయంపై సిబిఐతో విచారణ



హైదరాబాద్: తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే)లో నెలకొన్న వివాదాలపై హైకోర్టులో మంగళవారం విచారణ తరువాయి 2లో..



### సుగర్ ఫ్యాక్టరీ ఆధునీకరణకు

# అవసరమైతే దీక్ష చేస్తా

- ఉత్తరాంధ్ర వెనుకబాటుతనాన్ని పారదోలుతా
- చంద్రబాబు నిర్లక్ష్యం.. 17 మంది కార్మికులను చంపేసింది
- అమ్మవారి మొక్కు తీర్చుకునేందుకు దండాలు చేస్తారా?
- విశాఖ సీతమ్మధారలో పార్టీ కార్యాలయం ప్రారంభం
- పవన్ పార్టీలోకి దాడి వీరభద్రరావు?
- విశాఖలో నాయకుల చేరిక వెల్లువ
- జనసేన అధినేత పవన్ కల్యాణ్



అనకాపల్లి : చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా 17 మంది విరమణ సుగర్స్ కార్మికులు ఆకలి చావులతో చనిపోయారని, వారి మరణాలను చంద్రబాబు ఖాతాలోకి వేయక తప్పదని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. మంగళవారం అనకాపల్లి పర్యటనకు విచ్చేసిన, పవన్‌కు నియోజకవర్గ జనసేన నాయకుడు కొణతాల సీతారాం ఆధ్వర్యంలో ఘనస్వాగతం లభించింది. పర్యటనలో భాగంగా, నెహ్రూ చౌక్ వద్ద ఏర్పాటైన భారీ బహిరంగ సభలో పవన్ మాట్లాడుతూ అనకాపల్లి ఎంపీ, ఎమ్మెల్యే ఇద్దరూ ప్రజలను దోచుకోవడానికి తప్పితే, సంక్షేమం చేకూర్చడానికి, పనికిరావడం లేదన్నారు. ఒక పక్క ఎంపీ అవంతి చూస్తే రైల్వే జోన్ పట్ల ఎంతో నిర్లక్ష్యంగా మాట్లాడడం బాధకరమన్నారు. ఇప్పటి వరకు ఆయన సుగర్ ఫ్యాక్టరీ విషయంపై ఎందుకు స్పందించలేదో రైతులకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. మరో పక్క ఎమ్మెల్యే పీలా గోవింద్ ఒక మైనింగ్ మాఫియాను నడుపుతున్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. అనకాపల్లిలో సగానికి తరువాయి 2లో..







# గీతంలో తరగతులు ప్రారంభం

## వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు



సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలలో ఇంజనీరింగ్ తరగతులు మంగళవారం తేది: ప్రారంభమయ్యాయి. ఇటీవల నిర్వహించిన అడ్మిషన్ కౌన్సెలింగ్ ద్వారా వివిధ కోర్సులలో ప్రవేశాలు కల్పించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా ఒడిస్సా, పశ్చిమ బెంగాల్, ఝార్ఖండ్, ఛత్తీస్‌ఘడ్, బీహార్, అస్సాం, మహారాష్ట్ర, ఢిల్లీ తదితర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన విద్యార్థులు, తల్లిదండ్రులతో విశ్వవిద్యాలయం ప్రాంగణం కిటకిటలాడింది. విద్యార్థులు సౌకర్యార్థం ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లను, ఒరిజినల్ సర్టిఫికేట్‌ల తనిఖీ విభాగాలను ఏర్పాటు చేశారు. ఈ ఏడాది హాస్టల్ వసతి సధుపాయం పూర్తి స్థాయిలో కల్పించేందుకు విశ్వవిద్యాలయం ఏర్పాట్లు చేయడంతో తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.ఈ ఏడాది నుంచి విదేశీ విద్యార్థులకు ప్రవేశాలు కల్పించడంతో నేపాల్,బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ తదితర దేశాలకు చెందిన విద్యార్థులు ఇంజనీరింగ్ ,బిబిఎమ్ కోర్సుల పట్ల ఆశక్తి కనబరిచారు.

**వ్యక్తిత్వవికాస తరగతులతో శ్రీకారం**

వివిద కోర్సులలో ప్రవేశం పొందిన మొదిటి సంవత్సరం విద్యార్థులకు ప్రముఖలతో వక్తిత్వవికాస తరగతులను వారం రోజుల పాటు నిర్వహించనున్నారు,ఆద్యాత్మిక వేత్తలు, ఐఐటి నిపుణులు,సామాజిక కార్యకర్తలు, మానసిక శాస్త్రవేత్తలతో ప్రసంగాలు ఏర్పాటు చేస్తున్నారు.

**దేశం గర్వించదగ్గ నిపుణులుగా తయారు చేస్తాం:**

విద్యార్థులు, తల్లిదండ్రులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఇంజనీరింగ్ విద్యతో పాటు సాఫ్ట్‌వేర్ రంగంలో వస్తున్న మార్పులను, భౌగోళిక రాజకీయ పరిణామాలను గమనిస్తున్నామని తదనుగుణంగా సిలబస్‌లో మార్పులు చేస్తున్నామని దేశం గర్వించదగ్గ ఇంజనీరింగ్ నిపుణులుగా విద్యార్థులను తయారు చేయడం తమ లక్ష్యమన్నారు. ప్రవేశం పొందిన ప్రతి విద్యార్ధి పైన ప్రత్యేక శ్రద్ధతో వ్యవహరించడానికి ఫ్యాకల్టీ సభ్యులతో ఏర్పాటైన కమిటీలను ఆయన వివరించారు. గీతం లో ప్రవేశం పొందే విద్యార్థులకు ప్రాంగణ నియామకాలలో ఎంపికయ్యే విధంగా దశల వారీ శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అలాగే గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మశీలో జరిగిన కార్యక్రమంలో ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.గణపతి విద్యార్థులకు దిశ నిర్దేశం చేసారు.గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంటులో జరిగిన కార్యక్రమంలో ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.షీలా విద్యార్థులకు దిశ నిర్దేశం చేసారు.

# రాజీవ్ నగర్ వద్ద పాకల తోలగింపులో ఉద్రిక్తత ...

**- ఓ మహిళకు అస్వస్థత - పాకలు తొలగించిన జీవీఎంసీ అధికారులు**

**- భారీగా మోహరించిన పోలీసులు**



కంచరపాలెం: జీవీఎంసీ 43 వ వార్డు కంచరపాలెం పరిది రాజీవ్ నగర్ వద్ద మంగళవారం ఉదయం జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అదికారులు పాకల తొలగింపు చర్యలు చేపట్టారు. దింతో ఆప్రాంతంలో ఒక్కసారిగా ఉదృత వాతవరణం చోటు చేసుకుంది. రంగంలోకి దిగిన కంచరపాలెం, ఎయిర్ పోర్ట్ జోన్ పోలీసు అక్కడివారిని చెదరగొట్టారు . ఈక్రమంలో అదికారులతో వగ్వాదం చేస్తున్న మహిలను పోలీసు లు అక్కడినుండి బయటకు తీసుకువెళ్తున్న సమయంలో ఆమేకు ఛాతీ నొప్పి రావటంతో పోలీసు లు హుటా హుటిన కేజి హెచ్ కు తరలించారు.

అయితే రాజీవ్ నగర్ ప్రాంతంలో ఉన్న సుమారు 5 ఎకరాల రైల్వే స్థలంలో 276 కుటుంబాల వారు పాకలు నిర్మిచునున్నారు.

మురికి వాడలను అబివృద్ధి చేయడం లో బాగంగా ఆప్రాంతంలో నివసితులకు పక్క ఇల్లు నిర్మించేందుకు జీవీఎంసీ అదికారులు చర్యలు చేపట్టారు. స్థలం రైల్వే కు సంబంధించినది కావడంతో స్థలమార్పిడిలో బాగంగా రాజీవ్ నగర్ స్థలానికి బదులుగా కొమ్మాది వద్ద కొంత ప్రభుత్వ స్థలాన్ని రైల్వే అదికారులకు కేటాయించారు. రాజీవ్ నగర్ వద్ద నివాసముంటున్న 65 మందికి కొమ్మాది వద్ద నిర్మించిన జే .ఎన్ .ఆర్ హౌసింగ్స్ ఇల్లు కేటాయించారు .మిగిలిన

210 కుటుంబాల ప్రజలకు రాజీవ్ నగర్ వద్ద జీ ప్లస్ త్రీ ఇల్లు నిర్మించి ఇచ్చే విదంగా ఇటివలే జీవీఎంసీ ఏపీ టిడ్కో సంస్థ కు నిర్మాణ పనులు అప్పగించారు.

ఇందులో బాగంగా గత వారం రోజులనుండి రాజీవ్ నగర్ ప్రాంతవా సులకు ఈప్రాంతం కాలి చేయాలని సూచించిన వారు కాలి చేయకపోవటంతో జీవీఎంసీ కమిషనర్ అదేశాలమేరకు రెవెన్యూ అదికారులు పోలీసు ల సహకారంతో పాకల ను తొలగించామని జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అదికారులు అంటున్నారు.

అయితే తమ కు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా తమ పాకాలను తొలగించారని అక్కడి నివాసితులు ఆరోపిస్తున్నారు.

ప్రతినెలా శక్రమంగా ఇంటి పన్ను తో పాటుగా కరెంట్ బిల్ చెలిస్తున్నామని తమకు చెప్పకుండా విద్యుత్ సరపర నిలిపివేసి పాకలను తొలగించారని వాపోయారు .

పాకల తొలగింపు లను అర్బన్ తహశీల్దార్ నాగభూషణ్ , పశ్చిమ జోన్ ఎసిపి లంక అర్జుణ్ పర్యవేక్షించగా, పాకల తోలగింపులో జీవీఎంసీ డి.సి.పి రాంబాబు , వివిద జోన్ల టౌన్ ప్లానింగ్ ఏసీపీలు మదుసూధనరావు , సత్యనారయణ , నాయుడు తదితరులున్నారు . సంస్థ కు నిర్మాణ పనులు అప్పగించారు . ఇందులో బాగంగా గత వారం రోజులనుండి రాజీవ్ నగర్ ప్రాంతవాసులకు ఈప్రాంతం కాలి చేయాలని సూచించిన వారు కాలి చేయకపోవటంతో జీవీఎంసీ కమిషనర్ అదేశాలమేరకు రెవిన్యూ అదికారులు పోలీసు ల సహకారంతో పాకల ను తొలగించామని జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అదికారులు అంటున్నారు .పాకల తొలగింపు లను అర్బన్ తహశీల్దార్ నాగభూషణ్ , పశ్చిమ జోన్ ఎసిపి లంక అర్జుణ్ పర్యవేక్షించగా, పాకల తోలగింపులో జీవీఎంసీ డి.సి.పి రాంబాబు , వివిద జోన్ల టౌన్ ప్లానింగ్ ఏసీపీలు మదుసూధనరావు , సత్యనారయణ , నాయుడు తదితరులున్నారు.

# 'జనసేన పోరాట యాత్ర' పోస్టర్ ఆవిష్కరణ

గాజువాక: ఈ నెల 5వ తేదీన గాజువాకలో జరుగు జనసేన బహిరంగసభ సందర్భంగా మంగళవారం వుడా కాలనీలోని మామిడి తోట ప్రాంగణంలో నియెజవర్గ మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య ఆద్వర్యంలో జనసేనపోరాట యాత్ర పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సంధర్బంగా మాజీ ఎమ్మెల్యే చింతలపూడి మాట్లాడుతూ జనసేనపార్టీ ఆద్వర్యంలో పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో తప్పక ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, ప్రజలు జనసేనకు మద్దతు తెలుపుతున్నారని, దీనికి నిదర్శనం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఎక్కడికి వెళ్ళిన ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారని అన్నారు. ఈ నెల 5వ తేదీన జరుగు జనసేనపార్టీ బహిరంగ సభకు అభిమానులు, శ్రేయోభిలాషులు, ప్రజలు అత్యధికంగా పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కిల్లానిం-ాయుడు, గుంటూరు మూర్తి, శ్రీకాంత్, నూకరాజు, రామారావు, మత్యేశ్వర్రావు, పవన్, శిరీషా, విశాఖత్రిల్లర్ వెంకట్, రామిరెడ్డి పాల్గొన్నారు.

## పర్యావరణ ప్రేమికులకు సత్కారం

యలమంచిలి రూరల్ : గ్రామాలను పచ్చదనంగా తీర్చిదిద్దడంలో ఇటీవల ద్వితీయ బహుమతి సాధించిన కొత్తలి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్సీ చలపతిరావు అన్నారు. రాష్ట్ర స్థాయి అవార్డు పొందిన కొత్తలి సర్పంచ్ ఎర్రపాత్రుడు, ఎంపిటిసి సభ్యులు వి.రాజును అనకాపల్లికి చెందిన విల్లూరి రామచంద్రరావు, యడ్లపల్లి శ్రీనివాసరావు, ఆడారి రామారావు సన్మామసించారు. అలాగే ఎంపిడిఒ సందీప్, ఉపాధి ఏపిఒ సత్యవతి, ఈసి శంకరరావు, శ్రీనివాసరావు, శిరీషలను కూడా సన్మానించారు.



**విశాఖ జిల్లా మాలమహనాడు జిల్లా అధ్యక్షులు గా పారిపల్లి రామారావు నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు ధనరాసి శ్యాం సుందర్ హుక్కు పత్రం జారీచేశారు.అధ్యక్షుడు అదేశాలతో రాష్ట్ర మాలమహనాడు ప్రధాన కార్యదర్శి తిరగటి శివ జిల్లా అధ్యక్షులు పదవిని ఇస్తున్నట్లు తెలియజేసారు**

# సంగీత కళాశాల ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

విజయనగరం: ప్రాశ్చాత్య సంగీత, నృత్యాలపట్ల ఆసక్తి చూపుతున్న నేటితరానికి భారతీయ కళలపట్ల అవగాహన కల్పించి ఆకర్షితాలను చేసే ఉద్ధేశ్యంతో విజయనగరం మహారాజా ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో వివిధ విభాగాల్లో నాలుగు సంవత్సరాల సర్టిఫికెట్ కోర్సు, రెండు సంవత్సరాల డిప్లమో కోర్సులలో శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తులను ఆహా&ఇనిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ బురిడి అనూరాధ తెలిపారు. గాత్రం, వీణ, వయొలిన్, నాధస్వరం, మృదంగం, డోలు, భరతనాట్యం తదితర కోర్సులుంటాయనా తెలిపారు. 2017--7వ నెల 1వ తారీఖునకు దరఖాస్తుదారులు 10 సంవత్సరాల వయస్సునిండి వుండాలని తెలిపారు. వయోపరిమితి లేదన్నారు. డిప్లమో కోర్సులో ప్రవేశానికి సంబంధిత డిసిప్లిన్ సర్టిఫికెట్ కోర్సు ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. సంవత్సరానికి సర్టిఫికెట్ కోర్సుకు 1300 రూపాయలు, డిప్లమోకు 1700 రూపాయలు రుసుము చెల్లించాలని కళాశాల ఉదయం 7 గంటల నుంచి 9.30 గంటల వరకు ఉంటుందని సాయంత్రం 4 గంట నుండి 6.30 వరకు ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఒకపూట గానీ, లేదా రెండుపూటలా గానీ హాజరుకావచ్చని తెలిపారు. 50 రూపాయలు చెల్లించి దరఖాసు& పొందవచ్చని, వివరాలకు కళాశాల నెంబరు 08922-223751ను సంప్రదిచవచ్చని తెలియజేశారు.

# హత్య కేసులో నిందితుడికి ఖైదు పోలీసులకు ప్రశంసలు



విజయనగరం: జిల్లాలోని డెంకాడ మండలం పరిధిలో చినతాడివాడ గ్రామానికి చెందిన కానూరి ఆచారికి యావజ్జీవ ఖైదుతో పాటు 40వేల రూపాయాల జరిమానా విధిస్తూ సెషన్సు జడ్జి ఆలపాటి గిరిధర్ తీర్పుఇచ్చారు. ప్రాసిక్యూషన్ సాక్ష్యాలను సక్రమంగా పెట్టి, నిందితుడు ఆచారికి శిక్షపడటంలో కీలకపాత్ర పోషించిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ జి.పాలరాజు అభినందించి, ప్రసంశాపత్రాలు నగదు అవార్డు అందించారు. కానూరి ఆచారి పుట్టు మూగ, చెవిటి వాడు, చెడు వ్యసనాలకు అలవాటు పడి తనకు పెండ్లి చేయమని తల్లి సావిత్రమ్మను వేధించేవాడు. ఆచారిలో మార్పురావటానికి తల్లి ప్రయత్నించింది. తదుపరి పెండ్లి చేయాలని అనుకుంది. అయితే 2017 జూన్ 2వ తేదీన పెండ్లి కోసం తన తల్లిని ఒత్తిడి చేసి తల్లి తలపై చెక్కతో తీవ్రంగా గాయపర్చాడు. విషయం పోలీసులకు తెలిసి డెంకాడ ఎస్.ఐ ఎస్.కృష్ణవర్మ హత్యాయత్నంగా కేసు నమోదు చేసి సావిత్రమ్మను చికిత్స నిమిత్తం విశాఖ కె.జి.హెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. ఈ కేసును హత్యగా మార్పు చేసి అప్పటి భోగాపురం సి.ఐ ఈ. నర్సింహరావు దర్యాప్తు చేపట్టినారు.

మొదటి పేజీ తరువాయి

## ఎస్వీఆర్ చిరంజీవి

చేసి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఏ ప్రభుత్వం చేయని సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం చేస్తోందని సీఎం చెప్పారు. నిరుద్యోగ భృతి, హోంగార్డులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వీఆర్‌ఏల వేతనాలను పెంచి వారి కలల్ని నిజం చేశామన్నారు. రాష్ట్రంలో 19 లక్షల ఇళ్లు మార్చి లోగా పూర్తి చేస్తామని సీఎం వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతి పేదవాడికి సొంతింటి కలను నిజం చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఎస్వీఆర్ విగ్రహాన్ని తయారు చేసిన వడియార్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమం పురస్కరించుకొని ముఖ్యమంత్రి సమక్షంలో పలువురు కార్యకర్తలు వైకాపా నుంచి తెదేపాలో చేరారు.

## ప్రజల దగ్గరకు వెళ్లి కరచాలనం.. సంభాషణ

చెప్పలేనంత బలం వస్తుంది అని మోదీ పేర్కొన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మోదీకి ప్రాణహాని ఉందని ఇటీవల వార్తలు వెలువడిన విషయం తెలిసిందే. ఆయనకు ఉన్న వ్యక్తిగత భద్రతను మరింత పటిష్ఠం చేయాలని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ప్రత్యేకంగా కొన్ని మార్గదర్శకాలను చేసింది. పలు మార్లు మోదీ భద్రతను, ప్రొటోకాల్‌ను పక్కన బెట్టి స్వయంగా ప్రజల దగ్గరకు వెళ్లి వాళ్లతో కరచాలనం చేస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలోనే భద్రత విషయంలో మోదీని ప్రశ్నించగా.. అందుకు ఆయన పై విధంగా బదులిచ్చారు.

## మంచు వర్షం..

ప్రయాణికులతో సంప్రదింపులు జరుపుతున్నారని, అందరికీ ఆహారం, ఇతర వసతి సదుపాయాలు అందేలా చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. వయోధికులైన యాత్రికులందరికీ సిమ్‌కోట్‌లో మెడికల్ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. హిల్సాలో కూడా తాము పోలీసుల సహాయం కోరినట్లు సుష్మ ట్వీట్ చేశారు. తెలుగు, తమిళం కన్నడ, మలయాళ భాషల్లో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నంబర్లను ఆమె ట్విటర్‌లో పోస్ట్ చేశారు. పిండి నరేష్ +977 9808082292 (తెలుగు), ఆర్ మురుగన్ +977 98085006 (తమిళం), యోగేంద్ర +977 9823672371 (కన్నడ), రంజిత్ +977 9808500644 (మలయాళం). ప్రణవ్ గణేశ్ +977 -9851107006 (ఫస్ట్ సెక్రటరీ). మానస సరోవర్ యాత్రలో చిక్కుకున్న కన్నడ యాత్రికులంతా క్షేమంగా ఉన్నారని కర్ణాటక ప్రభుత్వం వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశంతో దిల్లీలోని ఏపీ భవన్ అధికారులు తెలుగు యాత్రికుల సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. నేపాల్‌లోని రాయబార కార్యాలయాన్ని సంప్రదించారు. పలువురు యాత్రికులతో ఫోన్‌లో మాట్లాడారు. యాత్రికులకు పూర్తి సహకారాలు అందించాలని, వారిని తిరిగి క్షేమంగా స్వస్థలాలకు చేరాలా చూడాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

***మానస సరోవర్ యాత్రలో విషాదం***

***కాకినాడ వాసి మృతి***

మానస సరోవర్ యాత్రలో విషాదం చోటుచేసుకుంది. తిరుగు ప్రయాణంలో కాకినాడకు చెందిన గ్రంధి సుబ్బారావు ప్రాణాలు కోల్పోయాడు. టిబెట్ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. సబ్బారావు మృతదేహాన్ని హిల్సా నుంచి సిమిల్‌కోట్‌కు తరలించి అక్కడి నుంచి నేపాల్‌గంజ్‌కు తీసుకువచ్చారు. పోస్ట్‌మార్టం అనంతరం లఖ్‌నవూ మీదుగా స్వస్థలానికి మృతదేహాన్ని తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ విషయమై నేపాల్ రాయబార కార్యాలయంతో ఏపీ భవన్ కమిషనర్ శ్రీకాంత్ సంప్రదింపులు జరిపారు.

మానస సరోవర్ యాత్రకు వెళ్లిన వేలాది మంది యాత్రికులు నేపాల్-చైనా సరిహద్దుల్లో చిక్కుకుపోయారు. ఈ ప్రాంతంలో గత మూడు రోజులుగా హెలికాప్టర్లు తిరగడం లేదు. రవాణాకు అంతరాయం కలగడంతో వీరంతా చైనా సరిహద్దు సమీపంలో నేపాల్‌కు చెందిన హిస్సా సరిహద్దు శిబిరంలో ఉండిపోవాల్సి వచ్చింది. అక్కడి బేస్‌క్యాంపులో సరైన ఆహారం, వసతులు లేక వారు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటక, ఇతర ప్రాంతాలకు చెందిన వారు కూడా ఉన్నారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన వారిలో మహిళలు కూడా ఎక్కువ మందే ఉన్నారు.

***ఉత్తరాఖండ్ డీజీపీతో మాట్లాడిన ఏపీ డీజీపీ***

హిల్సా వద్ద చిక్కుకుపోయిన తెలుగు యాత్రికులను ఆదుకోవాలని ఉత్తరాఖండ్ డీజీపీ పి.అనిల్‌ను ఏపీ డీజీపీ ఆర్పీ ఠాకూర్ కోరారు. ఉత్తరాఖండ్ డీజీపీకి ఆర్పీ ఠాకూర్ ఫోన్ చేసి యాత్రికుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారిని సురక్షితమైన ప్రాంతాలకు తరలించాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు యాత్రికుల సొంత జిల్లాలైన కృష్ణా, ప్రకాశం, ఉభయగోదావరి తదితర జిల్లాల ఎస్పీలతోనూ డీజీపీ మాట్లాడారు. మరోవైపు ఈ అంశాన్ని పర్యవేక్షించాలంటూ శాంతిభద్రతల అదనపు డీజీపీ హరీష్ కుమార్ గుప్తాను డీజీపీ ఆదేశించారు.

## తితిదేకు హైకోర్టు నోటీసులు

జరిగింది. నగల మాయం, ఆదాయ వ్యాయాలు, గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపారన్న అభియోగాలపై సీబీఐతో విచారణకు ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ దాఖలైన ప్రజాప్రయోజన వాజ్యంపై ఉన్నత న్యాయస్థానం విచారణ జరిపింది. ఈ మేరకు తితిదే సీఈవోతో పాటు, రాష్ట్ర దేవాదాయ శాఖను హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లోగా దీనికి సంబంధించిన పూర్తి వివరాలతో ప్రమాణపత్రం దాఖలు చేయాలని ఆదేశించింది. గుజరాత్‌కు చెందిన భూపేందర్ గోస్వామి, గుంటూరు జిల్లాకు చెందిన అనిల్‌కుమార్ అనే ఇద్దరు భక్తులు గతంలో పిల్ దాఖలు చేశారు. వీటిపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించాలని వారు పిటిషన్‌లో కోరారు. ఈ పిల్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం పూర్తి వివరాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వంతో పాటు తితిదేను ఆదేశించింది.

## సుగర్ ఫ్యాక్టరీ ఆధునీకరణకు అవసరమైతే దీక్ష చేస్తా

పైగా క్వారీలు అనుమతులు లేకుండా, నడుస్తున్నాయని, వీటన్నింటికి ఎమ్మెల్యే అండదండలు ఉన్నాయని ఆరోపించారు. దోచుకునే విషయంలో ఎమ్మెల్యే పీలా ఆఖరుకు నూకాంబిక అమ్మవారిని కూడా విడిచిపెట్టలేదన్నారు. ఎన్నికలలో గెలిస్తే అమ్మవారికి బంగారు కిరీటం చేయిస్తానని మొక్కుకున్నా ఎమ్మెల్యే తన సొంత డబ్బుతో కాకుండా, దందాలు చేసి పోగువేసిన డబ్బుతో కిరీటం చేయించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. తనకు అనకాపల్లితో చాలా సంబంధం ఉందన్నారు. తనకు ఎంతో ఇష్టమైన రచయిత సిరివెన్నల సీతారామశాస్త్రి ఈ ప్రాంతం వారు కావడమే తన ఇష్టానికి కూడా కారణమన్నారు. అనకాపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం, జనసేన ఎన్నికల మేనిఫేస్టోలో ఒక ప్రత్యేక మేనిఫేస్టోలో రూపొందిస్తామన్నారు. గడిచిన ఎన్నికలలో ఇక్కడ నుంచి తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసిన ఎంపీ, ఎమ్మెల్యేలకు మద్దతు తెలపడం తాను ఎప్పటికీ మరిచిపోలేని తప్పిదంగా పవన్ వ్యాఖ్యానించారు.

***సుగర్ ఫ్యాక్టరీ కోసం అవసరమైతే దీక్ష ....***

వివి రమణ సుగర్ ఫ్యాక్టరీ ఆధునీకరణ కోసం, కార్మికుల జీతం బకాయిల చెల్లింపు కోసం, అవసరమైతే దీక్ష చేపట్టడానికి తాను సిద్ధంగా ఉన్నానని, పవన్ కళ్యాణ్ ప్రకటించారు. బహిరంగ సభ అనంతరం ఆయన ఫ్యాక్టరీని సందర్శించారు. ఈసందర్భంగా కర్మాగారం ప్రస్తుత స్థితి గతులపై ఆరా తీసారు. అనంతరం మాట్లాడుతూ నాలుగు వారాల్లోగా, కార్మికుల జీతాలు చెల్లించకపోతే ఎట్టి పరిస్థితిల్లోను ఉపేక్షించేది లేదన్నారు. 30 వేల మంది జీవితాలు ఆదారపడి ఉన్న ఫ్యాక్టరీని పట్టించుకోకుండా వదిలేయడం విచారకరమన్నారు. తాను ఫ్యాక్టరీ సందర్శనకు వస్తున్నానని తెలిసి అమరావతిలో మంగళవారం ఇదే ఫ్యాక్టరీ కోసం సమీక్ష నిర్వహించడం దేనికి సంకేతమో చెప్పాలని, ప్రశ్నించారు. తెలుగుదేశ ప్రభుత్వం ఫ్యాక్టరీని ఆధునీకరించ లేకపోతే జనసేన అధికారంలోకి వచ్చాక, ఆదునీకరిస్తామని హామీ ఇచ్చారు. ఎందుకంటే ఫ్యాక్టరీ ఆదునీకరణ బకాయిల చెల్లింపులు పెద్ద విషయం కాదన్నారు. చంద్రబాబునాయుడు ఒక పర్యటన మినహాయించుకుంటే అలా మిగిలే డబ్బుతో ఫ్యాక్టరీని బాగుచేయవచ్చునన్నారు. ఒక పర్యటనకోసం రెండు కోట్ల రూపాయుల ప్రజాధనం ఖర్చు పెట్టే చంద్రబాబు రైతుల జీవితాలతో ముడిపడి ఉన్న ఈ ఫ్యాక్టరీని పట్టించుకోవడం లేదని, కాని జనసేన విడిచిపెట్టదని పవన్ ఈసందర్భంగా చెప్పారు.

***నాయకుల చేరిక వెల్లువ***

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఉత్తరాంధ్రలో ఉన్న జనసేనాని పలువురు నేతలను కలుసుకోనున్నారని తెలుస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం తన అనకాపల్లి పర్యటనలో సీనియర్ రాజకీయ నాయకుడు దాడి వీరభద్ర రావును కలిశారు. ఆ పార్టీ నుంచి బయటకు వచ్చారు. ప్రస్తుతం దాడితో పాటు ఆయన తనయుడు రత్నాకర్ తటస్థంగా ఉన్నారు. ఇటీవల జనసేనలో పలువురు చేరిన విషయం తెలిసిందే. జనసేన పోరాట యాత్ర ప్లాన్‌గా సాగుతోంది. ఓ వైపు ఆయా ప్రాంతాల్లోని ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, మరోవైపు పార్టీ అభిప్రాయాలకు అనుగుణంగా ఉంటారని భావిస్తున్న వారిని జనసేనాని చేర్చుకుంటున్నారు. తద్వారా పార్టీ బలోపేతంపై కూడా పవన్ దృష్టి సారించారని భావించవచ్చు.

***జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం***

ఇదిలా ఉండగా, విశాఖపట్నంలోని సీతమ్మధార టీపీటీ కాలనీలో జనసేన నూతన కార్యాలయం మంగళవారం ప్రారంభమైంది. శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలతో దీనిని పవన్ ప్రారంభించారు. ఉత్తరాంధ్ర వెనుకబాటుతనాన్ని పారదోలే వరకు పోరాటం చేస్తామన్నారు. ఇందుకు పాలకుల నిర్లక్ష్యమే కారణం అన్నారు. ఈ వెనుకబాటుతనానికి కారణాలు అన్వేషఇంచడంతో పాటు ఇక్కడి సమస్యలపై చర్చించి పరిష్కార మార్గాలు సూచించి అభివృద్ధికి బాటలు వేసేందుకు మన కార్యాలయం వేదిక కావాలన్నారు.

# బీజేపీతోనే రైల్వేజోన్ సాధ్యం

- టీడీపీది రాజకీయ ధర్నా
- బిజెపి నాయకుల ఉద్ఘాటన



విశాఖపట్నంః 4వ తేదీన రైల్వే జోన్ కోసం తలపెట్టిన ధర్నా రాజకీయ ప్రయోజనాల కోసం, టీడీపీ కార్యకర్తలను ఉత్తేజపరచటానికి మాత్రమే కానీ, టీడీపీ నాయకులకు జోన్ పట్ల చిత్తశుద్ధి లేదని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. 2003వ సంవత్సరంలో దేశంలో 9 రైల్వే జోనులను 16 జోన్లకు పెంచారు. వివిధ ప్రాంతాలలో డిమాండ్లను దృష్టిలో ఉంచుకొని, జోన్లను పెంచటం జరిగింది. 2003వ సంవత్సరంలో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నది. కేంద్రంలో భాగస్వామిగా ఉన్నది. రైల్వే పార్లమెంటరీ కమిటీ చైర్మన్‌గా, తెలుగుదేశం సీనియర్ నాయకులు కింజరాపు ఎర్రంనాయుడు ఉన్నారు. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు చేయాలనీ గత 20 సంవత్సరాలుగా డిమాండ్ ఉన్నది. దేశంలో జోన్లు పెంచినపుడు, కేంద్రంలో బలమైన భాగస్వామిగా ఉన్నా కూడా, సరిగా స్పందించకపోవడం వలన, 2003వ సంవత్సరంలో జోన్లు పెంచినపుడు విశాఖ కేంద్రంగా జోన్ ఏర్పాటు కాలేదు. కేవలం టీడీపీ వైఫల్యం వలెనే 2003లో అవకాశం ఉన్నా విశాఖకు రైల్వే జోన్ రాలేదు. గత నాలుగు సంవత్సరాలలో కూడా టీడీపీ పార్లమెంటు సభ్యులు కొందరు విజయవాడ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. విశాఖ కేంద్రంగా రైల్వే జోను ఏర్పాటు చేయాలని టీడీపీ, పార్టీ పరంగా చాల సమయం తరువాత స్పందించింది. టీడీపీ పార్లమెంటు సభ్యులు, ఢిల్లీలో రైల్వే జోన్ గురించి చులకనగా మాట్లాడటం, జోను లేదు, జీను లేదు అని స్వయానా అనకాపల్లి పార్లమెంటు సభ్యుడు అవంతి శ్రీనివాస్ మాట్లాడిన తీరు ప్రజలు గమనించారు. ప్రజలు, టీడీపీ ధర్నాను, రాజకీయ ధర్నాగానే చూస్తున్నారు. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ కావాలని అనేక సంవత్సరాలుగా డిమాండ్ ఉన్నది. భారతీయ జనతా పార్టీ కూడా వివిధ ఉద్యోగ సంఘాలు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలతో రైల్వే జోన్ కోసం పోరాడాయి. 2014 ఎన్నికల మేనిఫెస్టోలో కూడా జోన్ సాధిస్తామని, విశాఖ ప్రజలకు హామీ ఇచ్చింది. భారతీయ జనతా పార్టీ నాయకులూ అనేక సందర్భాలలో కేంద్ర మంత్రులు సదానంద గౌడ్, సురేష్ ప్రభును కలిసి, జోన్ గురించి చర్చించడం జరిగింది. భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా కూడా విశాఖ కేంద్రంగా రైల్వే జోన్‌కు సూత్రప్రాయంగా అంగీకరించారు. కనుక అతి త్వరలో భారతీయ జనతా పార్టీ ద్వారా మాత్రమే విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు అవుతుందని విశాఖ ప్రజలకు తెలియచేస్తున్నామని భారతీయ జనతా పార్టీ నాయకులు ఉద్ఘాటించారు.

# స్వచ్ఛత పాటిస్తే ఆరోగ్యం మన సొంతం

**ఇందుకు యువత నడుంకట్టాలి**

**పౌర ఆరోగ్య శాఖాధిపతి డాక్టర్ దేవిమాధవి**



విశాఖపట్నంః ప్రతీ ఒక్కరూ ఒక్కో ఆరోగ్య కేంద్రంగా మారాలని, తమ వలన పరిసరాలలో, పుర జనులలో అరోగ్యాభివృద్ధి జరగాలని, అందుకు యువత నడుము కట్టాలని ఆంధ్రా వైద్య కళాశాల పౌర ఆరోగ్య శాఖాధిపతి డాక్టర్ దేవిమాధవి ఆకాంక్షించారు.

మంగళవారం అరిలోవలో వున్న స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్‌లో హిందుస్థాన్ పెట్రోలియం వారి ఆద్వర్యంలో జరుగుతున్న పక్షోత్సవాలలో భాగంగా స్వచ్ఛతా రధాన్ని జెండా ఊపి ప్రారంభించారు. విశాఖ చుట్టుపక్కల వున్న పల్లె ప్రాంతాలలో స్వచ్ఛతావశ్యకతను విశదీకరించే కార్యక్రమాలను ఈ నెల 15 వరకు తమ విద్యార్థుల సహకారంతో నిర్వహిస్తున్నట్టు ఇన్స్టిట్యూట్ ఇంచార్జ్ సి.వి.నరసింహ దాసు తెలిపారు.

హాజరైన వారందరిచేత డాక్టర్ జీవన్ స్వచ్ఛతా ప్రమాణం చేయించారు.

50 మంది విద్యార్థులతో పాటు అధ్యాపకులు విజయ కుమార్, చంద్రశేఖర్, రమణ, సిబ్బంది పాల్గొన్నారు. తొలిరోజు స్వచ్ఛతా రథం ఆనందపురం ప్రాంతంలో పర్యటించి అవగాహనా కార్యక్రమాలు నిర్వహించింది.

# విద్యావేత్త, జనహృదయనేత డా. ఎంవివిఎస్ మూర్తి

- మహిళా సంఘాల ఆధ్వర్యాన మూర్తి జన్మదినోత్సవం
- పలు సాంఘిక కార్యక్రమాల నిర్వహణ



విశాఖపట్నంః గ్రేటర్ విశాఖ 28 వార్డు తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో డ్వాక్రా మహిళా సంఘాలు నిర్వహించిన డాక్టర్ ఎంవీ వీఎస్ మూర్తి జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి విల్లూరి చక్రవర్తి మాట్లాడుతూ డా. ఎంవీవీఎస్ మూర్తి గీతం విశ్వవిద్యాలయమును స్థాపించి అనేకమంది విద్యార్థి విద్యార్థులను విద్యా వేత్తలుగా తీర్చిదిద్దిన మహానేత్త, నిగర్వి ,పేదల పెన్నిధి, జన హృదయ నేత, అజాత శత్రువు విశాఖకు పెద్దదిక్కు అని ఆయన కొనియాడారు. అనంతరం బర్తడే కేక్‌ను కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకొన్నారు. అనంతరం వందమంది పేద మహిళలకు చీరలు మరియు వంట సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంవీవీఎస్ మూర్తి మహిళ సంక్షేమ సంఘ అధ్యక్షురాలు విల్లూరి తిరుమల దేవి మరియు సత్య , మాధవి , గౌరమ్మ , ఫాతిమా అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

# రైల్వేన్యూకోలనీలో ఎమ్‌పిఎమ్ ట్రస్టు వైద్య శిబిరం

**సీజనల్ వ్యాధులతో బాధపడుతున్నట్లు వైద్యుల గుర్తింపు**



విశాఖపట్నంః రాష్ట్ర శాసన మండలి సభ్యుడు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఎమ్.పి.ఎమ్. ట్రస్టు ఇటీవల ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్టుతో కలసి మంగళవారం స్థానిక రైల్వేన్యూకోలనీ లోని 31వ వార్డు కమ్యూనిటి హల్ లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడమే లక్ష్యంగా ఎమ్‌పిఎమ్ ట్రస్టు ఉచిత వైద్య శిబిరాల నిర్వహణపై దృష్టి నిలిపిందన్నారు. కలుషిత వాతావరణం కారణంగా కంటి సమస్యలతో పాటు వివిధ రకాల రోగాలతో సతమతమవుతున్న స్థానికులు ఈ వైద్య సేవలు పొందాలన్నారు.ఈ శిభిరంలో మూత్రపిండాల సమస్యలు, స్త్రీలసమస్యలు, క్షయ, మోకాళ్ళలో ఆరుగుదల, గుండె జబ్బులకు, పరీక్షలు జరిపారు. ఈ ఉచిత వైద్య శిభిరం ద్వారా స్థానికులలో ఆధికశాతం మంది కాలుష్య సమస్యలు, కంటి సమస్యలు, వినికిడి సమస్యలతో బాధ పడుతున్నట్లు వైద్యులు గుర్తించారు.

గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, పెద్ద ఎత్తున సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు. కాగా మంగళవారం 220 మందికి దంత పరీక్షలు, 150 మందికి కంటి వైద్య పరీక్షలు, 200 మంది స్త్రీ సంబంధిత పరీక్షలు, 200 మంది సాధారణ పరీక్షలు నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయుకులు గోగినేని సాంబశివరావు, కన్నమ్ వెంకటరమణరావు,దువ్వికాళి ప్రసాద్, జి.సత్యానారాయణ, శ్రీకృష్ణ, నున్నమ్ నాగేంద్ర, ట్రస్ట్ నిర్వాహకులు ఆళ్ళ శ్రీనివాసు, పి.వి.రామారెడ్డి, అత్తిలి శంకరావు, పడాల దేవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నా భర్తకు ప్రాణ భిక్ష పెట్టండి

## ప్రముఖ గాయని సూర్యకుమారి అభ్యర్థన




విశాఖపట్నంః కళలకే తన జీవితాన్ని అంకితం చేసిన గాయకుడు, స్థానిక సరాగమాలిక ఆర్కెస్ట్రా నిర్వాహకులు పి.ఎస్.ఎస్.కుమార్ ప్రస్తుతం కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతూ మృత్యువుతో పోరాడుతున్నారని అతని భార్య, ప్రముఖ గాయని పి.సూర్యకుమారి తెలిపారు. మంగళవారం ఉదయం డాబాగార్డెన్స్ వి.జె.ఎఫ్. ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె తన పరిస్థితిని వివరించారు. కుమార్ ప్రస్తుతం హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో అత్యవసర చికిత్స పొందుతున్నారు. కుమార్‌కు వెంటనే కాలేయ మార్పిడి ఆపరేషన్ నిర్వహించాలని దీనికోసం సుమారు రూ.30 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారన్నారు. చాలీచాలని సంపాదనతో కళారాధనలతోనే బ్రతుకీడుస్తున్న అతి సామాన్య కుటుంబమైన వీరికి ఆపరేషన్ నిర్వహించే ఆర్థిక స్థోమత లేనే లేదు. దీంతో కుమార్ ఆపరేషన్‌కు కళాహృదయులు తలోచేయి వేసి సహకరిస్తే తన భర్తకు పునర్జన్మ లభిస్తుందని కుమార్ భార్య సూర్యకుమారి అటు ప్రభుత్వానికి, ఇటు స్వచ్ఛంధ సేవా సంస్థలకు వేడుకుంటున్నారు. పిల్లలు లేని కారణంగా తాము బాలికను దత్తత తీసుకున్నామని కుమార్‌కు జరగరానిది ఏమైనా జరిగితే ఆ బాలిక భవిష్యత్ కూడా ప్రశ్నార్థకం అవుతుందని సూర్యకుమారి ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖ కళకారుల సంక్షేమ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి అయిన కుమార్ దైన్యస్థితిని తెలుసుకొని స్థానిక కళాకారులు తమ వంతు సాయంగా ఓ లక్ష రూపాయలను కుమార్ దంపతులకు అందజేశారన్నారు. ఈ నేపథ్యంలో అత్యంత ఖరీదైన ఈ ఆపరేషన్ నిర్వహణకి సహృదయులన దాతలు ఆర్థికంగా సహకరించాలని సూర్యకుమారి కోరుతున్నారు. కుమార్ ప్రాణాలు కాపాడటానికి సహాయం చేయదలచినవారు ఎస్.బి.ఐ. ఎకౌంట్ నెం.20324323720, ఐ.ఎఫ్.ఎస్.సి. కోడ్ ఎస్.బి.ఐ.ఎన్.003208, తన ఫోన్ నెం. 7386374877, 9848068536 అని సూర్యకుమారి కోరుతున్నారు.

సమావేశంలో విశాఖ కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కె.జనార్ధన్, స్నేహాంజలి ఆర్ట్స్ అధ్యక్షుడు వి.ఎన్.మూర్తి, ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు చెన్నా తిరుమలరావు, సంఘం ఉపాధ్యక్షుడు కె.వి.రమణారావు, కీరవాణి ప్రసాద్, తబలిస్టు ధనుంజయలు పాల్గొన్నారు.

## నానో అణువులతో వాహన ఇందనసామర్థ్యం పెంపు

**గీతంలో పరిశోధనకు పిహెచ్‌డి అవార్డు**



సాగర్‌నగర్ : ద్విచక్రవాహనాలు, కార్లలో ఇంజన్ ఇందన సామర్థ్యాన్ని పెంచడానికి నానో అణువులను వాడటం ఉపయోపడగలదని తన పరిశోధనల ద్వారా గుర్తించినట్లు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థి రవీంద్రనాద్ ఠాకూర్ వెల్లడించారు. హిందుస్థాన్ పెట్రోలియం కార్పోరేషన్ (హెచ్‌పిసిఎల్) పరిశోధన మరియు అభివృద్ధి విభాగం సహకారంలో గీతం ఇనిస్టిట్యూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్రవిభాగంలో ప్రొఫెసర్ ఎమ్.శరత్ చంద్రబాబు, ప్రొఫెసర్ వి.శ్రీనివాస్‌ల మార్గదర్శకంలో తన పరిశోధన జరిపనట్లు ఆయన తెలిపారు.హెచ్‌పిసిఎల్ ఆర్ అండ్‌డి విభాగం చీఫ్ జనరల్ మేనేజర్ డాక్టర్ ఎ.కె.జైన్ తన పరిశోధనకు కీలక సహకారం అందించారని తెలిపారు.నానో అణువుల వాడకం ద్వారా ద్విచక్ర వాహనాల ఇంజన్‌లో 5నుంచి 8శాతం ప్రయోజనం కనిపించగా కార్లలో 3శాతం మేర ఇందన సామర్థ్యం పెరిగిందన్నారు.మొత్తం మీద వాహనాల ఇంజన్‌ల జీవితకాల సామర్థ్యం 20 శాతం మేరకు నానో అణువులను వాడటం ద్వారా పెరిగే అవకాశం ఉందన్నారు.కాగా రవీంద్రనాద్ ఠాకూర్ జరిపిన పరశోధనలకు గాను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పిహెచ్‌డి అవార్డును ప్రకటించింది.

# ఘనంగా ఎంవివిఎస్.మూర్తి జన్మదిన వేడుకలు



విశాఖపట్నం : ఎమ్మెల్సీ ఎంవివిఎస్.మూర్తి జన్మదిన వేడుకలు విశాఖ నగరంలోని తన బంగ్లా వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జివిఎంసి హైస్కూల్ మాధవధార పూర్వ విద్యార్థుల సంఘం ఛైర్మన్ సనపల బంగారురాజు ఎంవివిఎస్.మూర్తి గారికి పుష్పగుచ్ఛం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షులు తెలుపుతూ మీరు పలు జన్మదిన వేడుకలు నిర్వహించుకొని పేదల సంక్షేమం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం తెలుగుదేశం పార్టీ ప్రజల్లో ఉండే విదంగా ఇలాంటి జన్మదిన కార్యక్రమాలు నిర్వహించుకోవాలని మూర్తి గారికి సనపల బంగారురాజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంవివిఎస్.మూర్తి మాట్లాడుతూ విశాఖకు రైల్వే జోన్ వచ్చినంత వరకు పుట్టినరోజు వేడుకలు చేసుకోకూడదని మరియు విశాఖలో ప్రయాణికులు, ప్రయాణించే సమయంలో యుద్ధ విమానాలను ప్రవేశ పెట్టిడం భాదాకరమని ఎన్‌డిఎ ప్రభుత్వం వలన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సనపల పాండురంగారావు, పేడాడ సత్యన్నారాయణ, సనపల అనీల్‌కుమార్, మూల రాము, ఎంవివిఎస్.మూర్తి గారుకి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పరిశుభ్రతే ఆరోగ్యం - ఆరోగ్యమే మహాభాగ్యం

- దోమలు చేరడానికి అవకాశం లేకుండా పరిశుభ్రత పాటించండి
- ఓపెన్ పోగులు లేకుండా పారిశుద్ధ్యం నిర్వహించండి
- అన్ని నీటి కుండీలుపైన మూతలు ఉంచండి
- అన్ని కాలువలులో మురుగు ప్రవహించేలా చూడండి
- పేదలకు ఉత్తమ సేవలందించడం ద్వారా మన్ననలు పొందండి
- విస్తృత ప్రచారం ద్వారా వ్యాధుల నివారణ
- ఇంటింటికి వచ్చే మలేరియా బృందాలకు సహకరించండి
- జివిఎంసి కమిషనర్ హరినారాయణన్




విశాఖపట్నం : జివియంసి పరిధిలోని ప్రజలు, పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యం, ఆరోగ్యమే మహాభాగ్యమని కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా 22, 23 వార్డులలో మంగళవారం ఆయన పర్యటించి పలుసూచనలు చేశారు. దోమల ఉత్పత్తికి, అవి చేరడానికి అవకాశం లేకుండా పరిశుభ్రత పాటించాలని కోరారు. రోడ్లపై ఓపెన్ పోగులు వలన పరిశుభ్రత దెబ్బతింటుందని సక్రమంగా పారిశుధ్యం నిర్వహించడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చునని అభిలషించారు. అదేవిధంగా ఇంటిలోని నీటిబిందెలు, ఇంట బయట నీటి కుండీలపై మూతలు ఉంచాలని సూచించారు. ఇంటిలోని నీటిని మూడురోజులకొకసారి పారబోసి డ్రైడే పాటించడం ద్వారా డెంగూ వ్యాధి వ్యాప్తి చెందకుండా నివారించవచ్చునని పేర్కొన్నారు. అన్ని కాలువలు చెత్తతో నిండి వాననీరు, మురుగునీరు ప్రవహించకుండా ఉండడం వలన దోమల వ్యాప్తికి దోహదమవుతోందని, ప్రజలు కాలువలలోనికి చెత్త వేయవద్దని హితవు పలికారు. అన్ని కాలువలలో మురుగు, వర్షం నీరు ప్రవహించేలా చూడాలని పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు.

పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రజలలో అవగాహన పెంపొందించాలని పేర్కొన్నారు. పనికిరాని సామాన్లు, రబ్బర్ టైర్లు, సీసాలు, ఇతర సామగ్రిని ఎప్పటికప్పుడు తొలగించడం ద్వారా దోమల వ్యాప్తిని నిరోధించవచ్చునని అభిప్రాయపడ్డారు.

వర్షం నీరు, మురుగునీరు ప్రవాహానికి అవరోధంగా ఉన్న డ్రెయిన్లను తెరచి మురుగు ప్రవహించేటట్లు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జివియంసి ప్రచారంతో ప్రజలను చైతన్యవంతం చేస్తోందని తెలిపారు. ఇంటింటికి వచ్చే మలేరియా బృందాలకు సహకరించాలని కోరారు. 22వ, 23వ వార్డులకు చెందిన ఏ.వి.ఎన్ కళాశాల, ఆశిపాపవీధి, రెల్లివీధి, దిగువరెల్లివీధి, గొల్లవీధి, జబ్బర్‌తోటలలో పర్యటించారు. పేదలకు ఉత్తమ సేవలందించడం ద్వారా మన్ననలు పొందాలని పేర్కొన్నారు.

పర్యటనలో జోనల్ కమిషనర్ చిట్టిబాబు, ఇ.ఇ గణేష్‌కుమార్, ఏ.యం.ఓ.హెచ్ డా.సుధాకర్, బయాలజిస్టు కోటేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, మలేరియా సిబ్బంది పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి



అచ్యుతాపురం : సీజనల్ వ్యాధులపై గ్రామాలలో విస్తృతంగా పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో బలరాముడు అన్నారు. సోమవారం మండల కార్యాలయంలో వైద్యాధికారి ఎ.కనక మహాలక్ష్మి ఆధ్వ ర్యంలో జరిగిన ఆశా కార్యకర్తల నెలవారీ సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

వర్షాకాలంలో నీటి నిలువలు వలన దోమలు పెరిగే విధానంపై, వాటి వల్ల వచ్చే వ్యాధులపై సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం వున్నం దున పరిసరాలు పరిశుభ్రతపై ప్రజలను చైతన్య పరచాలన్నారు. స్థానిక పిహెచ్‌సి వైద్యాధికారి కనకమహాలక్ష్మి మాట్లాడుతూ మిషన్ ఇంద్రధనస్సు భాగంగా అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 19 సంవత్సరాల లోపు వారందరికి వారికి అందవలసిన టీకాలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌ఎన్ గ్రాస్ మాడ్గర్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాణి, హెల్త్ సూపర్‌వైజర్స్ ఆర్.సుశీల, జి.హరికృష్ణ, లండా అప్పలకొండ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయభాను


## సంపాదకీయం

### నీతి అయోగ్ నీటి లభ్యత

నీతి ఆయోగ్ విడుదల చేసిన నివేదికలో రాబోయే కాలంలో దేశం తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కోబోతున్నదని ఆందోళన వ్యక్తంచేసింది. వివిధ స్వచ్ఛంద సంస్థలు, స్వతంత్ర వ్యక్తులతో దేశ వ్యాప్తంగా నీటి లభ్యత, కరువు పరిస్థితితో పాటు, నీటిని నిల్వ చేసుకోవటంలో అనుసరిస్తున్న పద్ధతులు, అందులో మెరుగైనస్థితిలో ఉన్న రాష్ట్రాలు ఏవనే వాటిపై కూడా నీతి ఆయోగ్ విస్తృతమైన అధ్యయనం చేయించింది. ఆ అధ్యయన నివేదికలో భీతి గొలిపే విషయాలు వెలుగులోకి వచ్చాయి. దేశవ్యాప్తంగా సుమారుగా అరువై కోట్ల మంది చాలినంత నీరు అందుబాటులో లేక అనేకవిధాలుగా అవస్థలు పడుతున్నారని తేలింది. నీటి కాలుష్యం, చాలినంత నీరు అందుబాటులో లేకపోవటం, నీటి సంబంధిత వ్యాధులతో ఏటా సుమారుగా రెండు లక్షల మంది మరణించడం దిగ్భ్రాంతికరం. కరువు కోరల్లో చిక్కింది గ్రామీణ ప్రాంతాలు మాత్రమే కాదు, నగరాలు కూడా తీవ్రనీటి సమస్యను ఎదుర్కొంటున్నాయి. దేశంలోని 21 ప్రధాన నగరాలు కూడా వచ్చే రెండేళ్లలో తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కోబోతున్నాయని నీతి ఆయోగ్ తెలిపింది. ఇందులో హైదరాబాద్ కూడా ఉండటం ఉమ్మడి రాష్ట్రంలో పాలకులు అనుసరించిన విధానలోపమే కారణమని వేరేగా చెప్పక్కరలేదు. అయితే ఇప్పటిదాకా దేశవ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా ఏర్పడిన కరువు కాటకాలకు కారణం మనిషి స్వయంకృతాపరాధమే. అభివృద్ధి పేరిట పర్యావరణాన్ని బలిపెట్టే చర్యలకు పూనుకోవటం, అడవుల నరికివేత మూలంగా రుతుపవనాలు గతి తప్పాయి. అతివృష్టి, అనావృష్టి కరువు కాటకాలకు అర్థమే మారిపోయింది. వర్షాలు లేక కరువు ఒకసారి అయితే, వరదలతో కరువు మరోసారి మనుషులను వెంటాడుతున్నది. నగరాల పరిస్థితి మరింత దయనీయం, ప్రమాదకరంగా మారింది. ఆధునికాభివృద్ధిలో ఆకాశాన్నంటే మేడలు పెరుగుతుంటే, మరోవైపు భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. పెద్ద భవనాలు, విశాలమైన రోడ్లతో మహానగరాలన్నీ కాంక్రీట్ వనాలై విస్తరిస్తూ ఉంటే, వాన చినుకు కురియగానే వరద తాకిడితో వణికిపోతున్నాయి. ప్రధానంగా నగరాల విషయానికి వస్తే ఆ ప్రాంతంలో ఉన్న జలాశయాలన్నీ ఆక్రమణలకు గురికావటం, ఇబ్బడిముబ్బడిగా భూగర్భ జలాలను బోరు పంపులతో నీటిని తోడేస్తున్నా పట్టించుకోని స్థితి నీటి కటకటకు ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు. కురిసిన నీటిచుక్క భూమిలోకి ఇంకే పరిస్థితే ఉండదు. అంతటా తారు రోడ్లు, కాంక్రీటు భవనాలతో నిండిపోవటంతో వర్షపు నీరంతా వరద ప్రవాహమై రోడ్లపై ప్రవహించి కాలనీలను ముంచెత్తే పరిస్థితి దాపురిస్తున్నది. నీటి కరువును తీవ్రంగా ఎదుర్కొంటున్న వాటిలో దేశ రాజధాని ఢిల్లీ, బెంగళూరు, ముంబై సహా ప్రధాన నగరాలన్నీ ఉన్నాయి. ఏటా వాన కాలం వచ్చిందంటే ముంబై నగరాన్ని వరదలు ముంచెత్తటం చూస్తూనే ఉన్నాం. బెంగళూరు, ఢిల్లీ లాంటి నగరాలు నీటికొరతతో తల్లడిల్లుతున్న స్థితి ఎప్పుడూ ఉంటున్నది. సరిగ్గా ఇలాంటి పరిస్థితుల్లోనే చైనాలో స్పాంజి సిటీ విధానంతో నగరాల నీటి ఎద్దడికి, కాలుష్యానికి చెక్ పెట్టే చర్యలను ప్రారంభించి అద్భుత ఫలితాలు సాధిస్తున్నారు. 2014లో స్పాంజ్‌సిటీ ప్రయోగాత్మక ప్రాజెక్టుగా లియాన్ యున్‌గంగ్ నగరంలో ప్రారంభించి నేడు చైనా అంతటా విస్తరించే ఏర్పాట్లు చేస్తున్నారు. వచ్చే పదేండ్లలో చైనాలోని 80 శాతం నగరాలను స్పాంజ్ సిటీలుగా మార్చేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతున్నారు. ఇవ్వాళ దేశంలో ప్రధాన నగరాలు ఎదుర్కొంటున్న నీటి సమస్యకు విరుగుడు స్పాంజ్‌సిటీ విధానమే పరిష్కారమని చెప్పక తప్పదు. నీతి ఆయోగ్ నివేదిక గ్రామీణ, పట్టణ ప్రాంత నీటి సమస్య గురించి చెప్పటమే కాకుండా, నీటి కరువు కారణంగా తలెత్తే తీవ్ర సామాజిక సమస్యల గురించి కూడా తెలియజేసింది. ప్రస్తుత పరిస్థితులు ఇలాగే కొనసాగితే దేశంలో తీవ్రమైన ఆహార కొరత ఏర్పడుతుందని, ఆహార భద్రత ప్రమాదంలో పడుతుందని హెచ్చరించింది. 2030 కల్లా నీటి వినియోగం రెండింతలు పెరిగి తీవ్రమైన నీటి కరువు ఏర్పడుతుందని అంటూ, మొత్తంగా జాతీయోత్పత్తిలో కూడా ఆరు శాతం తగ్గిపోతుందని నీతి ఆయోగ్ నొక్కి చెప్పింది. సరిగ్గా ఈ నేపథ్యంలోనే నీటి ఎద్దడిని ఎదుర్కోవటానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు, పథకాలు గమనార్హమైనవి. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ లాంటి పథకాలతో గ్రామీణ ప్రాంత నీటి సమస్యను పరిష్కరించటమే కాదు, సాగునీటి ప్రాజెక్టులతో ఆహార పంటల ఉత్పత్తికి పెద్దపీట వేస్తున్నది. దీనికోసం వేల కోట్ల రూపాయాలు వెచ్చించి సాగునీటి ప్రాజెక్టులను నిర్మిస్తూ, వ్యవసాయరంగాన్ని బలోపేతం చేయటానికి అనేకవిధాలుగా కృషిచేస్తున్నది.

# పోలీసులు ప్రజలతో మమేకమై పని చేసేలా కృషి

## డిజిపి ఆర్ పి ఠాకూర్



తిరుపతి : ప్రజలతో మమేకమై, పనిచేసేలా పోలీసు వ్యవస్థను పటిష్టం చేస్తామని ఆంధ్ర ప్రదేశ్ నూతన డిజిపి ఆర్ పి ఠాకూర్ తెలిపారు. శనివారం తిరుమల శ్రీనివాసుని దర్శించుకున్న అనంతరం తిరుపతి పోలీసు అతిధి గృహం లో తిరుపతి మరియు చిత్తూర్ జిల్లా పోలీస్ డి.యస్.పి స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు, అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నా యొక్క ఆశయం ఫ్రెండ్లీ పోలీసింగ్, ఈ విధంగానే ముందుకి వెళ్తాను. పోలీస్ వ్యవస్థలో ర్యాంక్ పరంగా హోదాలు ఉన్నోచ్చు కాని, అందరం ఒకటే కుటుంబం అన్నారు. ఈ కుటుంబంలో ఎవరికి కష్టం వచ్చినా వారికి సహాయపడడంలో కుటుంబ పెద్దగా ముందు ఉంటానన్నారు. ఎక్కడా ఎవరికి సమస్య రాకుండా చూసుకునే భాద్యత కూడా నాపై వుంది. ముఖ్యంగా పోలీస్ వ్యవస్థలో ఇప్పుడున్న పరిస్థితిలో సాంకేతిక పరిజ్ఞానం చాలా అవసరమని, అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞాన్ని ఉపయోగించుకొని, పోలీస్ సేవలను ప్రజలుకు చేరువయ్యేందుకు కృషి చేస్తానని. తిరుపతిలో అర్బన్ యస్.పి గారి ఆద్వర్యం సి.సి. కెమరాల వ్యవస్థ చాలా అధ్భుతంగా పనిచేస్తూఉన్నదని అభినందించారు. చిన్న చిన్న మార్పులు చేసి ఇంకా బాగా పనిచేసే విదంగా చూస్తామన్నారు. అలాగే రాబోవు తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలని దృష్టిలో ఉంచుకొని తిరుమల తిరుపతిలో పూర్తిగా సి.సి కెమరాల పర్యవేక్షణలో ఉండే విధంగా ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించారు. అలాగే సాదారణ సిబ్బందిని కూడా పెంచుతామన్నారు. మరియు తిరుపతి తిరుమల నందు ట్రాఫిక్ సమస్య కూడా ఉందని టి.టి.డి వారితో సంప్రదించి పార్కింగ్ స్థలాలను చూసుకొని సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని తెలియచేసారు. రహదారులు, హైవేల యందు అవసరమైనచోటే బ్యారికేడ్స్ ను పెట్టి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలియజేసారు.

తీఅఈ సమావేశానికి అనంతపూర్ రేంజ్ డి.ఐ.జి జే.ప్రభాకర్ రావు ఐ.పి.యస్, కర్నూర్ రేంజ్ డి.ఐ.జి. జి.శ్రీనివాస్ ఐ.పి.యస్, తిరుపతి అర్బన్ యస్.పి అభిషేక్ మహంతి ఐ.పి.యస్, చిత్తూరు యస్.పి యస్.వి.రాజశేఖర్ బాబు ఐ.పి.యస్, తిరుమల యస్.పి మురళి కృష్ణ , తిరుపతి మరియు చిత్తూర్ జిల్లా అడిషనల్ యస్.పి లు, డి.యస్.పి లు, ఏ.ఆర్ డి.యస్.పి లు, టి.టి.డి విజిలెన్సు అధికారులు, పాల్గొన్నారు.

# విశ్వనట చక్రవర్తి ఎస్వీ రంగారావు - భీశెట్టి బాబ్జీ




విజయనగరం: నటనకు నిలువెత్తు నిర్వచనంగా నిలిచిన విశ్వనట చక్రవర్తి ఎస్వీ రంగారావు అని, తెలుగువారి కీర్తికి ప్రతీకగా చరిత్రలో శాశ్వత స్థానం సాధించి వెండితెర వెన్నెలగా వెలిగారని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ అన్నారు. ఎస్వీరంగారావు శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని తెలుగుభాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పల్లవి విద్యామందిర్‌లో ఏర్పాటు చేసిన సభలో పాల్గొని మాట్లాడుతూ ఎస్వీ రంగారావు నవరసాలను అలవోకగా అభినయించగల నటనా సార్వభౌముడని, విజయనగరంలో ఆయన కొంతకాలం పనిచేయడం విజయనగర వాసులకు గర్వకారణమని అన్నారు. నిండైన రూపం,స్వాభిమానం, అహంభావం, అమాయకత్వం, పొగరుబోతుతనం, నిర్లక్ష్యం, హాస్య, శాంత స్వభావం ఏదైనా నటనలో చూపగల నటశేఖరుడని, అందుకే మహామనీషిగా నిలిచారని అన్నారు.

ఎస్వీ ఆర్ దర్శకత్వం వహించిన చదరంగం అనే సినిమాకు, నిర్మించిన బాంధవ్యాలు అనే చిత్రానికి నంది అవార్డులు రావడం ఆయన అభిరుచికి అద్దం పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుభాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్, పాఠశాల కరస్పాండెంట్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనంతో గత స్మృతులును గుర్తు చేసుకున్న పూర్వ విద్యార్థులు



విజయనగరం : గజపతినగరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1977-79 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ చదువుకున్న పూర్వ విద్యార్థుల 'ఆత్మీయ సమ్మేళనం'ను విజయనగరం పట్టణం ఆర్కే గెస్టు హౌస్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించినట్లుగా డిఎస్పీ ఎల్.వి. శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో 1977-79 విద్యా సంవత్సరంలో గజపతినగరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులుతో సహా పాల్గొన్నారు. ఎంతో ఉత్సాహంగా జరిగిన ఈ 'ఆత్మీయ సమ్మేళనం'లో పాల్గొన్న వారంతా తమ వయస్సును మర్చిపోయి, గత స్మృతులను నెమరవేసుకుంటూ, ఒకరినొకరు అలింగనం చేసుకుంటూ గడిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు తమ కుటుంబ సభ్యులను ఒకరికొకరు పరిచయం చేసుకుంటూ, వారి బాగోగులును గురించి విచారణ చేస్తూ ఎంతో ఉల్లాసంగా గడిపారు.

ఈ ఆత్మీక సమ్మేళనంలో కొన్ని క్రీడా పోటీలను నిర్వహించగా, ఈ పోటీలలో పాల్గొని, తమ ప్రతిభను చాటుకున్నారు. తమకు విద్యను ప్రభోధించిన నాటి గురువులు అయిన గజపతినగరంనకు చెందిన అల్లు అప్పలస్వామి, రెడ్డి నారాయణ రావు, విజయనగరంనకు చెందినపప్పు జగన్నాధరావు, వి.చిదంబరం, ఎ. సత్యన్నారాయణ మూర్తి, ఎస్.కోటకు చెందిన బి.ఈ. ప్రసన్నకుమార్‌లను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించి, తమను ఎంతో ఉన్నతంగా తీర్చిదిద్దినందుకు తమ కృతజ్ఞతను తెలుపుకున్నారు. అనంతరం, తాము చదువుకున్న జూనియర్ కళాశాలను పూర్వ విద్యార్థులు అందరూ సందర్శించి, కళాశాల అభివృద్ధి కొరకు రూ. 25 వేలును ఖర్చు చేయాల్సిందిగా కళాశాల ప్రిన్సిపాల్‌కు అందజేసారు.

## కవి సమయం

### 'మహా సంగ్రామం'

సంగ్రామమే... మహా సంగ్రామమే
మానవ జీవన యానం.
జన జీవన పయనంలో గమ్యం చేరే వరకు
సంగ్రామ యోధులై సారించాలి
తన్ను-తాను రక్షించుకొంటూ;
ఎదుటవార్ని రక్షించే సమరశీలులై
మెలగాలి ...॥సం॥
తెల్లవారిందే తడువు
తుంభా - దుడ్డూ పట్టుకొని
పరుగు - నడకలు కొందరైతే;
కారులు - వేన్‌లు కొందరైతే;
బస్సులు - లారీలు కొందరైతే;
బైక్‌లు కొందరైతే;
ఘీంకార శబ్దాలతో అందరు
పరుగులు తీస్తుంటే; కనురెప్పపాటులో;
ట్రాఫిక్ సిగ్నల్స్ సెంటర్‌లో రెడ్ సిగ్నిల్ పడితే;
ట్రాఫిక్ నిబంధనల హెచ్చరికలు
వినబడుతుంటే ...॥సం॥
భుజాన నాగలి పట్టుకొని
బయలుదేరిన రైతన్న
పైర్ పొలంలో సంగ్రామమే
ఫలసాయం ఇంటికి వచ్చే వరకు
మహాసంగ్రామమే
హోరున - పోరున - ఘోరున
సాగేసంద్ర కెరటాలపై
రాటుకు - పోటుకు
మునుగుతూ - తేలుతూ
పడవను నడ్పె జాలారుల జీవనయానం
మహా సంగ్రామమే.
మేఘాలలో - గాలి మేఘాలలో
విమానయానాలలో జనజీవనం
మహా సంగ్రామమే
...॥సం॥

రచయిత
యల్.సిద్ధూ
సెల్:7702977293

# పంచాంగం

మాసం : నిజ జ్యేష్ఠ ; తిథి : షష్టి రా.7.20; పూర్వాభాద్ర రా.1.37; ఉ.వ.11.41ల 1.21.

బుధవారం 04-07-2018

**మేషం** : ఉపాధ్యాయులకు నూతన వాతావరణం, పరిస్థితులు ఆందోళన కలిగిస్తాయి. ప్రముఖుల సహాయంతో ఒక సమస్య నుంచి క్షేమంగా బయట పడతారు. ఖర్చులు, చెల్లింపులు ప్రయోజనకరంగా ఉంటాయి. ఇతరుల విషయా లకు దూరంగా ఉండటం క్షేమదాయకం. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరుతుంది. స్త్రీలు గృహాలంకరణ, విలాస వస్తువుల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. **వృషభం** : క్యాటరింగ్ పనివారలు, చేతివృత్తుల వారికి ఆశా జనకం. తరచూ వేడుకలు, శుభకార్యాలలో పాల్గొంటారు. ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. విద్యార్థుల్లో ఏకాగ్రత, పట్టుదల చోటు చేసుకుంటాయి. **మిథునం** : మీ యత్నాలు కొంత ఆలస్యంగానైనా పరిపూర్ణంగా పూర్తవుతాయి. చేపట్టిన పనుల్లో శ్రమాధిక్యత, ప్రయాసలు ఎదుర్కొంటారు. స్త్రీలకు బంధువుల వైఖరి నిరుత్సాహం కలిగిస్తుంది. అవివాహితులు శుభవార్తలు అందుకుంటారు. బంధువులతో మనస్పర్థలు తలెత్తుతాయి. **కర్కాటకం** : వస్త్ర, బంగారం, వెండి, ఫ్యాన్సీ వ్యాపారులకు పురోభివృద్ధి. మిత్రుల సహకారంతో కొత్త యత్నాలు మొదలెడతారు. ఆధ్యాత్మిక విషయాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ఉద్యోగస్తులు పై అధికారులను మెప్పిస్తారు. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు అనుకూలిస్తాయి. స్పెక్యులేషన్ రంగాల వారికి నిరుత్సాహం తప్పదు. **సింహం** :నిరుద్యోగులు, చేతి వృత్తుల వారికి ఆశాజనకం. వేడుకలు, శుభకార్యాల్లో అందరినీ ఆకట్టుకుంటారు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. పారిశ్రామిక రంగాల వారికి ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఆర్థిక లావాదేవీలు సామాన్యంగా ఉంటాయి. **కన్య** :ఆత్మీయుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. వ్యాపారాలకు కొత్త కొత్త పథకాలు, ప్రణాళికలు రూపొందిస్తారు. దంపతుల మధ్య పలు ఆలోచనలు చోటు చేసుకుంటాయి. ధన వ్యయంలో ఏకాగ్రత వహించండి. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. ఎదురు చూడకుండానే మీకు కొత్త అవకాశాలు లభిస్తాయి. **తుల** : ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచివి కాదని గమనించండి. వస్త్ర, ఫ్యాన్సీ, మందులు, రసాయన సుగంధ ద్రవ్య వ్యాపారులకు పురోభివృద్ధి. కోర్టు వ్యవహారాలలో ప్లీడరు, ప్లీడరు గుమస్తాలకు ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఖర్చులు అధికమవుతాయి. **వృశ్చికం** : ఆత్మీయుల కలయిక సంతోషం కలిగిస్తుంది. వ్యాపారాభివృద్ధికై చేయు కృషిలో రాణిస్తారు. రావలసిన ధనం అందటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. మీ కార్య క్రమాలు, పనులు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. **ధనుస్సు** :వ్యాపారాల విస్తరణలు, పరిశ్రమల స్థాపనలకు కావలసిన అనుమతులు మంజూరు కాగలవు. ఒక వ్యవహారం నిమిత్తం న్యాయవాదులతో సంప్రదింపులు జరుపుతారు. గృహంలో ఒక శుభకార్యానికి అనువైన పరిస్థితులు నెలకొంటాయి. మీ విలువైన వస్తువులు, పత్రాల విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. **మకరం** : స్త్రీలకు బంధువుల రాక వల్ల ఒత్తిడి, పనిభారం అధికమవుతాయి. పత్రిక, ప్రైవేటు సంస్థల్లోని వారికి యాజమాన్యం తీరు ఆందోళన కలిగిస్తుంది. చేతివృత్తులు, క్యాటరింగ్ పనివారలకు సదవకాశాలు లభిస్తాయి. ఏజెన్సీ, నూతన కాంట్రాక్టుల విషయంలో పునరాలోచన అవసరం. గృహ నిర్మాణాలు, మరమ్మతులు అనుకూలిస్తాయి. **కుంభం** : యెచనతో మసలుట మంచిది. జాగ్రత్త అవసరం. ఔషధసేవ చేస్తారు. దీర్ఘ రోగులకు తగు జాగ్రత్త అసవరం. తలచిన పనుల్లో జయం లాంటి శుభ సూచకాలున్నాయి. స్త్రీలకు నూతన పరిచయాలు, చుట్టు ప్రక్కల వారి నుంచి ఆహ్వానాలు అందుతాయి. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం మంచిది. **మీనం** :ఎంత ధనం వెచ్చించినా కోరుకున్న వస్తువు దక్కించుకుంటారు. పనిభారం అధికం. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. క్రయ విక్రయాలు లాభసాటిగా సాగుతాయి. కాంట్రాక్టర్లకు నూతన టెండర్ల విషయంలో లౌక్యం అవసరం. నూతన పెట్టుబడులు, లీజు,

# నేడు గ్రంథాలయంలో వివిధ రకాల పోటీలు

నర్సీపట్నం : గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య జయంతి సందర్భంగా వేసవి శిబిరంలో పాల్గన్న విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహి స్తున్నట్లు నర్సీపట్నం గ్రంథాలయ శాఖాధికారి ఎ.నూకరాజు తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఆదేశాల మేరకు మండల స్థాయిలో పోటీలు శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో ఈ నెల 4న ఉదయం 9 గంటల నుండి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీల్లో వ్యాసరచన, స్టోరీరైటింగ్, స్పోకెన్ ఇంగ్లీషు, చిత్రలేఖనం, వృక్తత్వ పోటీలు, స్టోరీటెల్లింగ్, డ్యాన్స్, స్కిట్‌పోటీలు, నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమ్మర్ రీడింగ్‌లో క్యాంపులో పాల్గన్న వారు మాత్రమే ఈ పోటీలకు అర్హులని తెలియజేశారు. జిల్లా స్థాయి పోటీలు విశాఖపట్నంలోని గాజువాక శాఖా గ్రంథాలయంలో ఈ నెల 11న ఉదయం 9గంటలకు జరుగుతుందన్నారు. జోనల్ స్థాయి పోటీలు విజయనగరం, రాష్ట్ర స్థాయిలో కూడా ఈ నెల 18న జరుగుతాయని తెలియజేశారు.


# తాండవ నిర్వాసితులపై కేసులు పెట్టడం తగదు

నాతవరం : పోడు వ్యవసాయం చేసుకుంటున్న తాండవ నిర్వాసితులపై అటవీ శాఖాధికారులు కేసులు పెట్టడం తగదని వైయస్సార్ కాంగ్రెష్ పార్టీ మండల నాయకులు సిద్దాబత్తుల వెంకటరమణ అన్నారు. మాధవ నగరం తాండవ గ్రామానికి చెందిన రైతులంతా తాండవ జలాశయ నిర్మాణ సమయంలో భూములు కోల్పోయారన్నారు. తాండవ నిర్మాణం చేయకముందు లోతట్టు ప్రాంతంలో వ్యవసాయ భూములు ఉండేవన్నారు. అక్కడ భూములు ఇల్లు కోల్పోవడంతో అప్పట్లో ప్రభుత్వం మాధవనగరం గ్రామంలో పునరావాసం కల్పించిందన్నారు. అప్పట్లో భూములు కోల్పోయిన వారందరికి ప్రభుత్వం మాధవనగరం ప్రాంతంలోని అటవీ సమీపంలో భూములు ఇచ్చి డిపట్టాలు ఇచ్చిందన్నారు. అప్పటి నుంచి కొందరు కొండ సమీపంలోని భూముల్లో తుప్పలు తొలగించి పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నా రన్నారు. ఇదే విధంగా తాండవ రిజర్వాయర్‌లో భూములు కోల్పోయిన నిర్వాసితులు కూడా గొలుగొండ మండలంలో పోడు వ్యవసాయం చేసుకుంటున్నారన్నారు.ఇప్పటికైనా వారు దాడులు విరమించుకోవాలని కోరారు.

## నిరుపేద విద్యార్థులు

# ఉన్నత చదువులపై దృష్టి పెట్టాలి

## ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్



విశాఖపట్నం: 55మంది నిరుపేద విద్యార్థులకు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ మంగళవారం పుస్తకాలు అందజేశారు. బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. నిరుపేద విద్యార్థులు ఉన్నత చదువులపై దృష్టి పెట్టాలని సూచించారు. విశాఖ దక్షిణం, 15వవార్డు, దొండపర్తి, పరదేశమ్మ గుడి సమీ పంలో ప్రజాదర్బార్ నిర్వ హించారు. ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. సమస్యలు వెంటనే పరిష్కరించాలని అధికారులను సూచించారు. పలువురు పేద విద్యార్థులకు పాఠశాల, కళాశాల ఫీజులు అందించారు.

స్వంత నిధులతో పేద విద్యార్థులకు ఆర్థిక సాయం చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణరెడ్డి, లక్ష్మీ శివ ప్రసాద్, కోటేశ్వరరావు, శంకరరావు, ముక్తి రామకృష్ణ, జివియంసి అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాలలపై దాడులను కేంద్రమంత్రితో ప్రస్తావిస్తా

## విశాఖ పార్లమెంట్ సభ్యుడు కంభంపాటి హరిబాబు



విశాఖపట్నం: ఇటీవల దేశవ్యాప్తంగా బాలలపై జరుగుతున్న లైంగికదాడులు, హత్యాచారాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి త్వరితగదిన దోషులకు శిక్షలుపడేలా కేంద్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి మేనకాగాంధీతో చర్చించి బాల బాధితులకు అండగా నిలిచేందుకు తన పూర్తి సహకారం అందిస్తానని విశాఖ పార్లమెంట్ సభ్యుడు కంభంపాటి హరిబాబు అన్నారు. మంగళవారం వరల్డ్ విజన్ ఛైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం పవర్, ఛైల్డ్‌లైన్ సంస్థలు ఎంవీపీ కాలనీ ఎ.ఎస్.రాజా మహిళా కళాశాల నుండి భారీ సంఖ్యతో విద్యార్థునులతో ర్యాలీగా వివిధ బాలల నినాదాలతో కూడిన ప్లే కార్డులు చేతబూని, పార్లమెంట్ సభ్యుడు కంభంపాటి హరిబాబు కార్యాలయం వరకు నినాదాలు చేస్తూ చేరుకన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

## 6న సిపిఐ కౌన్సిల్ సమావేశం

కొయ్యూరు : సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం ఈ నెల 6న కేడిపేటఅల్లూరి పార్కులో నిర్వహిస్తున్నామని ఆ పార్టీ మండల కార్యదర్శి ఇరువాడ దేముడు తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు విధిగా హాజరు కావాలన్నారు. పార్టీ కార్యాచరణ, భవిష్యత్ పోరాటాలపై చర్చిస్తామన్నారు.

# ప్రజాసాధికార సర్వేలో నమోదు కోసం వచ్చిన దరఖాస్తులను వెంటనే నమోదు చేయాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం: గతంలో నిర్వహించిన ప్రజాసాధికార సర్వేలో నమోదు కాని కుటుంబాలను ఇప్పుడు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ప్రజాసాధికర సర్వేలో నమోదు కోసం అనేక దరఖాస్తులు వస్తున్నాయని, అవి పరిష్కార వేదికలో పెండింగులో కనిపిస్తున్నాయని, ట్యాబులో లాగిన్ అయి వాటిని నమోదు చేస్తేనే జీరో అవుతాయని తెలిపారు. మంగళవారం కలెక్టర్ మండలస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనేక ప్రభుత్వ పథకాలను ప్రజాసాధికార సర్వే నమోదు అవసరం వుందని, ఈ జాబితాను ఆధార్ సీడింగ్ చేసి మాపింగ్ చేయాలని సూచించారు. సుమారు 42 లక్షల మందికి గానూ 4 లక్షల 50వేల వరకూ మ్యాపింగ్ జరిగిందని, మిగిలిన 37 లక్షల మందికి వివరాలను రాబోయే పదిరోజుల్లో మ్యాపింగ్ చేయాలని సూచించారు. బిసి కార్పొరేషన్ ద్వారా మంజూరు చేసే రుణాలకు లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియకు తేదీలను నిర్ణయించి బ్యాంకర్లను కూడా ఎంపిక కార్యక్రమానికి హాజరయ్యేలా చూడాలని, అప్పుడు మాత్రమే లబ్ధిదారుల ఎంపిక పక్కాగా జరగడంతో పాటు గ్రౌండింగ్సు కూడా ఖచ్చితంగా జరుగుతాయని అన్నారు. వంద శాతం గ్రౌండిగ్సు జరిగేలా బ్యాంకర్లు కూడా పనిచేయాలన్నారు. సాలిడ్‌వేస్ట్ యూనిట్లను సర్పంచులు, పంచాయితీ సెక్రటరీలతో చర్చించుకుని మంజూరైనవన్నీ గ్రౌండింగు జరిగేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ జి.సృజన, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ రవికుమార్, కల్యాణచక్రవర్తి, జివియంసి జోనల్ కమిషనర్లు హాజరైనారు.

### దేశం కోసం జీవితాలను త్యాగం చేసిన

# మహనీయుల విగ్రహాలను పరిరక్షించాలి

### -రాష్ట్ర వైకాపా ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి మర్డుపూడి



గాజువాక: దేశంకోసం ప్రాణత్యాగం, స్వాతంత్ర్యసముపార్జనకు కృషి, దేశానికి ఎనలేని సేవలందించిన మహనీయుల విగ్రహాలను పరిరక్షించాలని రాష్ట్ర వైకాపా ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి మర్డపూడి పరదేశి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ మేరకు మంగళవారం జోన్-5జోనల్ కార్యాలయంలో జెడ్సీకి వినతి పత్రాన్ని అందజేసారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ, రాజ్యాంగనిర్మాత భారతరత్న డా. బీఆర్ అంబేద్కర్, డా.బాబుజగ్జీవన్‌రామ్‌లే అనేక మంది దేశం కోసం పాటుపడ్డారని, స్వాతంత్ర్యం కృషి చేసారని అలాంటివారి విగ్రహాలను జీవీయంసీ అధికారులు క్రిందపడేసి అవమానపర్చడం తగదని మండిపడ్డారు. ఉపప్రధానిగా, కార్మిక మంత్రిగా రాజ్యాంగాన్ని చట్టం చేస్తూ దళితులకు హక్కులు కల్పిం చిన మహనీయుడు డా. బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలను లెక్కలేనివిధంగా మూలన పడేసి భద్రతకనీసం లేకుండా ఉంచడాన్ని అవమాన పర్చడంగా భావిస్తున్నామన్నారు. ఒక ప్రక్క దళితులపై అధికార ప్రభుత్వం మానభంగాలు, అత్యాచారాలను చేస్తుంటే మరోప్రక్క దళిత నేతలను అవమాన పర్చడం దారుణమన్నారు.

అధికారం తెదేపా చేతులలో ఉందని దళితుల భూములను కబ్జాలకు పాల్పడం దారుణమని మండిపడ్డారు. గతంలో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి ఆధ్వర్యంలో జీవీయంసీ నిధులుల సుమారు రూ.14లక్షలను అంబేద్కర్, బాబుజగ్జీవన్‌రావమ్ విగ్రాహాల ప్రతిష్ఠకు మంజూరు చేశారన్నారు. తక్షమే పెదగంట్యాడ జం.లో అంబేద్కర్, బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరుతూ జోన్-5జెడ్సీకి వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగట్లనందబాబు, పెద్దాడ రాములు, ములకలపల్లి వెంకటేష్, కటికల కల్పన, కొల్లిఈశ్వరరావు, బలిరెడ్డి పెంటయ్య, పెట్ల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# 39వ వార్డులో ఘనంగా ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలు




కేక్‌ను కట్ చేస్తున్న తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి సనపల పాండురంగారావు

విశాఖపట్నం : ఎమ్మెల్సీ ఎంవివిఎస్.మూర్తి జన్మదిన వేడుకలు 39వ వార్డు తేన్నెటినగర్‌లో మంగళవారం ఘనంగా జరిగాయి. నగర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి సనపల పాండురంగారావు అద్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి అందరికి పంపిణి చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎంవివిఎస్. మూర్తి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపన నుండి నేటి వరకకు కార్యకర్తలను అదరిస్తూ అనేక సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందేవిదంగా కృషి చేస్తున్నారని అన్నారు. ఇటువంటి ఎమ్మెల్సీ ఎంవివిఎస్.మూర్తిని జన్మదినం జరుపుకోవడం తమకు ఎంతో అనదంగా ఉందని అన్నారు. ఈ కార్య క్రమంలో నగర టిడిపి అధికార ప్రతినిధి సనపల పాండు రంగారావు, జిల్లా తెలుగు యువత కార్యదర్శి మూల రాము, బిసి సెల్ సెక్రటరి బత్తుల చక్రవర్తి, తెలుగు మహిళా అధ్యక్షురాలు పప్పల రామ రాజ్యం, ఉమా, లక్ష్మి, సరస్వతి, సిహెచ్. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ అక్రమాలపై విచారణ

### రోడ్లు భవనాలశాఖా మంత్రి అయ్యన్నపాత్రుడు


విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం : మాకవరపాలెం మండలం లచ్చన్నపాలెం పంచాయతీలో ఉపాధి హామీ నిధులను అక్రమంగా డ్రా చేసినట్లు తన దృష్టికి వచ్చిందని రోడ్లు భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు విలేకరులకు తెలిపారు. మంగళ వారం క్యాంపు కార్యాలయంలో తనను కలిసిన విలేకరులతో మంత్రి మాట్లాడుతూ దీనిపై సమగ్ర విచారణ జరపాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించనున్నట్లు చెప్పారు. లచ్చన్నపాలెంలో అటవీశాఖ నిర్వహిస్తున్న నర్సరీలో జరిగిన అక్రమాలపై మాకవరపాలెం ఇంచార్జి తహశీల్దార్ వి.వి.రమణ చేత విచారణ జరిపించామన్నారు. ఈ నర్సరీలో 75 మంది కూలీల పేర్లను వారికి తెలియకుండా నమోదుచేసి వారి పేరున ఉపాధిహామీ సొమ్మును పోస్టాఫీసులలో జమ చేస్తున్నట్లు, ఆ తరువాత కొండల అగ్రహారం పోస్టాఫీసులో 15 మంది ఖాతాలలో సొమ్ము విఆర్పీ డ్రా చేసినట్లు తేలిందన్నారు. అయితే జాబ్ కార్డులున్నా ఆ 75 మంది కూలీలు కారని, డ్రైవర్లుగా, కార్మికులుగా పనిచేస్తున్నారని, వారి పేరుమీద జాబ్ కార్డు ఉన్నట్లు వారికి సైతం తెలియదని వివరించారు. వీరు వంద రోజులు పని పూర్తి చేసినట్లు, వీరి ఖాతాలలో నెలకు ఎనిమిది నుండి పది వేల రూపా యల వరకు జమ అవుతున్నట్లు కనుగొన్నారని చెప్పారు. విచారణ కాపీని, కూలీలుగా నమోదు చేసిన వారి పేర్లు జాబ్ కార్డులను మంత్రి విలేకరులకు చూపించారు. దీని కి ముఖ్య సూత్రధారి విఆర్‌పి బండా శ్రీను గా గుర్తించారన్నారు. ఇటువంటి అక్రమాలు బయట పడనివి ఇంకా ఏమైనా ఉన్నాయా, ఈ అక్రమానికి మూలం ఏమిటి, ఈ వ్యవహారంలో ఎంతమంది ఉండొచ్చు మొదలైనవన్నీ క్షుణ్ణంగా విచారణ చేయాల్సి ఉందన్నారు. విఆర్పీని వెంటనే సస్పెండ్ చేసి సొమ్మును రికవరీ చేయాలని, ఇటువంటి వాటిపై జిల్లా కలెక్టరు, డ్వామా పిడి సమగ్ర విచారణ చేపడతారని మంత్రి తెలిపారు.

మూడు గ్రామాలలో భూగర్భ డ్రైనేజీ:


నియోజకవర్గంలోని మూడు గ్రామాలలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని రోడ్లు భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు.

క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గొలుగొండ మండలం ఏ.యల్. పురం పంచాయితీ (కృష్ణదేవిపేట), మాకవరపాలెం మండలం మాకవరపాలెం పంచాయితీ, నాతవరం మండలం నాతవరం పంచాయతీ లను ఎంపిక చేసి పంపించడం జరిగిందన్నారు.

సర్వే పూర్తయిందని ఏఎల్‌పురంకి రూ.5 కోట్ల 50 లక్షలు, మాకవరపాలెంకి రూ. 4 కోట్లు, నాతవరంకి రూ. 4 కోట్ల 50 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసినట్లు వెల్లడించారు. నిధులు నేరుగా ప్రభుత్వం నుండి పంచాయతీలకు విడుదల అవుతాయని చెప్పారు.

# తాడి సమస్యను ప్రభుత్వము దృష్టికి తీసుకువెళ్తా

### జనసేన అధినేత పవన్ కళ్యాణ్



పరవాడ: పరవాడ మండలం తాడి గ్రామ ప్రజల యొక్క సమస్యలను జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు తాడిగ్రామస్తులు వివరించారు. కాలుష్య కోరల్లో చిక్కుకున్న తాడి గ్రామాన్ని తరలించాలి అంటూ ఫార్మా కంపెనీల నుంచి వచ్చే కాలుష్యానికి ప్రజలు పడే ఇబ్బందులను ప్రజలు పవన్ కు విన్నవించుకున్నారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ జనసేన పార్టీ మీకు అండగా ఉంటుందని త్వరలో జనసేన పార్టీ నాయకులు తాడి గ్రామానికి వచ్చి ప్రతి ఒక్కరి సమష్యను అడిగి తెలుసుకుంటారని తాడి గ్రామానికి న్యాయం చేస్తుందని జనసేన మీకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

తాడి సమస్యను ప్రభుత్వము దృష్టికి తీసుకు వెళ్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి జనసేన సమన్వయకర్త మోటూరు సన్యాశినాయుడు, బొద్దపు శ్రీనువాసురావు అధిక సంఖ్యలో జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కన్నూరు స్కూల్‌ను సందర్శించిన ఎమ్ఇఒ సునీత

పరవాడ:పరవాడమండలముకన్నూరు గ్రామంలోస్కూల్‌ను ఎమ్ఇఒ ఎమ్.సునీత మంగళవారము సందర్శించారు. మధ్యాహ్నం బోజనాన్ని రుచి చూశారు. అనంతరము రికార్డులను పరిశీ లించారు. పాఠశాలలో ఎటువంటి అవకతవకులుజరిగీన సహించేదిలేదని ఈసందర్భంగాఅమె అన్నారు.

# అరకులోయ శాసన సభ్యులు కిడారి సర్వేశ్వరరావు ప్రజలతో ముఖాముఖి



అనంతగిరి : మండలంలోని మారుమూలపంచాయతీ యన్‌ఆర్ పురం పంచాయతీలో మంగళవారం అరకులోయ శాసన సభ్యులు కిడారి సర్వేశ్వరరావు ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా పర్యటించారు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రజలకు అందుతున్నవీ లేనివీ ప్రజలడిగి తెలుసుకున్నారు వైయస్ ఆర్ పురం .గుత్తాపుగుడ్డి. యన్‌ఆర్ పురం పంచాయతీ కుచెందిన అన్ని గ్రామాల ప్రజలు ఈకార్యక్రమములో అధిక సంఖ్యలో పాల్గొన్నారు( 3) మూడు లక్షలరుపాయలు డ్వాక్రా గ్రూపునకు రివాల్వింగ్ నిధులు ఎమ్మెల్యే సర్వేశ్వరరావు గారుచేతులు మీదుగా అందజేసారు పెన్షన్లు పంపిణీ కార్యక్రమం నూతన పంచాయతీ కార్యదర్శి తిరుమలా దేవి అంద జేసారు పంచాయతీ వీధి రహధారులకు30.00000 రుపాయలు నిధులు మంజూరు చేసినట్లుగా తెలిపారు జిల్లా పరిషత్ ఉపాద్యక్షుడు కొట్యాడ అప్పారావు 10.0000 పదిలక్షల రుపాయలు వీధి రహదారులకు మంజూరు చేస్తున్నట్లు గాతెలిపారు చిలకలగెడ్డ పంచాయతీ లో 650000.00అరవై అయిదు లక్షల రుపాయలతో రోడ్డు శంఖుస్థాపన చేసితిరి .ఈకార్యక్రమములో అరకులోయ మాజీ ఎమ్మెల్యే సీవేరిసోమా అనంతగిరి ఎంపీపి గుజ్జెలపైడితల్లి జిల్లా పరిషత్ ఉపాద్యక్షుడు కొట్యాడ అప్పారావు అరకులోయ ఎమ్పీపి శెట్టి అరుణ కుమారి తెలుగుదేశం పార్టీనాయకులు శెట్టి అప్పాలు. కళావతి . స్తానిక సర్పంచ్ స్తానిక ఎమ్పీటిసి బడ్నాయిన అచ్చెమ్మ గంగులు .రామయ్య కోటపర్తి రవి .సాగర సన్యాసిరావు .కోటపర్తి సీతయ్య ..మొసియా . జోగులు. జంప్రంగి దేవుడు .మండలతెలుగు దేశం పార్టీ అద్యక్షులు బుజ్జిబాబు .కార్యదర్శి ఆనందరావు. పుష్పానందం. చిట్టం రాజ్ కుమార్ శిరగంరామునాయుడు టోకురుపెద దొన్ను.టోకురు దొన్ను తడబరిక ముత్యాలమ్మ. పాండోయి జగన్ . గేదెల అంగరయ్య . జన్నిలక్ష్మణరావు మాదలసింహాద్రి వీరమల్ల శివశంక్రావు పాల్గొన్నారు.

# భీమిలి నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధికి తక్షణ చర్యలు

- దీర్ఘకాలికంగా అపరిష్కృతంగానున్న పలు సమస్యలను తక్షణమే పరిష్కరించాలి
- సింహాచలం, కృష్ణాపురం ఇనాం భూముల సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు
- మంగమారి పేటలో ఎన్‌టిఆర్ గృహాల నిర్మాణానికి వెంటనే భూమిని కేటాయించాలి
- భీమిలీ బీచ్‌రోడ్డు అభివృద్ధి, సుందరీకరణ పనులను వేగవంతం చేయాలి
- రాష్ట్ర మానవవనరుల అభివృద్ధిశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం: భీమిలి నియోజకవర్గంలో దీర్ఘకాలికంగా అపరిష్కృతంగానున్న పలు సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టాలని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జాయింట్ కలెక్టర్ జి.సృజన, జివియంసి కమిషనర్ ఎం.హరినారాయణన్, వుడా ఉపాధ్యక్షులు పి.బసంతకుమార్ తదితరులతో మంత్రి సమావేశమై భీమిలి నియోజకవర్గం పరిధిలోని పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గం అభివృద్ధికి గత నాలుగేళ్లుగా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నప్పటికి తగినంతగా అభివృద్ధి కనిపించడంలేదన్నారు. ఇక ఏ మాత్రం ఆలస్యం కాకుండా అభివృద్ధి పనులు నిరాటంకంగా కొనసాగే విధంగా అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు.

సింహాచలం, ఇనాం భూముల వ్యవహారం ఆర్‌డిఓ కోర్టులో విచారణ జరపాలని హైకోర్టు మధ్యంత ఉత్తర్వులు జారీ చేసిన నేపధ్యంలో పంచగ్రామాల ప్రజల నుండి విజ్ఞాపనలు సేకరించి, విచారణను సకాలంలో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. మంగమారిపేటలో 200 ఎన్టీఆర్ గృహాల నిర్మాణాలకు అవసరమైన 272 ఎకరాల భూమి కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. భీమిలీ బీచ్‌రోడ్డు అభివృద్ధి, సుందరకీరణ పనులను వేగవంతం చేయాలని మంత్రి గంటా శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. భీమిలి సాగరతీరంలో పార్కు అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలన్నారు. సింహాచలం పుష్కరిణిని, రాణిగార్డెన్స్‌ను అభివృద్ధి పర్చాలని సింహాచలం దేవస్థానం ఇఓను మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో వుడా కార్యదర్శి శ్రీనివాస్, రామచంద్రమోహన్, శ్రీనివాసన్, ప్రసాదరావు, కల్యాణచక్రవర్తి తదితరులతో పాటు వుడా, జివియంసి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి ఆవాస యోజన పథకంతో
READY TO OCCUPY FLATS
విశాఖపట్నం, బౌడారా రోడ్డులో మనోరమా థియేటర్ ప్రక్కన ప్రధానమంత్రి ఆవాసయోజన పథకంతో,
బెడ్‌రూమ్, కిచెన్, బాత్‌రూమ్‌తో గల ఫ్లాటు
2.67 లక్షల సబ్సిడీతో లభించును. సొంతగృహం లేనివారు మాత్రమే అర్హులు. కావలసిన వారు పరిశీలించి బుక్ చేసుకోగలరు.
STC PVT. LTD.
Visakhapatnam.
63010 38815
63010 31410
86889 26966
0891-2722459
11958 3/7-10/7

## ప్రకటన

శ్రీ రొట్టా పరదేశరావుగారి కుమారుడు శ్రీ రొట్టా గోవిందు అను నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా

నేను, ది.22-06-2018వతేదీన ఇంజరం నుండి యానాం బైపాస్ రోడ్డుకు జెరాక్స్ నిమిత్తం నా బైక్ పై వెళ్లు మార్గ మధ్యలో బైక్ వెనుక రింగుకు తగిలించిన ముఖ్యమైన పేపర్సు గల కవరు పడిపోయినది. సదరు కవరులో నేను ఇతరులకు ఇవ్వవలసిన బాకీలను తీర్చివేసి వారి వద్ద గల నా తాలుకు తొమ్మిది(9) నా సంతకాలు చేసిన ఖాళీ ప్రామిసరీ నోట్లు మరియు రూ.100/-లు నాన్-జుడీషియల్ స్టాంప్ పేపర్సు, నా సంతకాలు గల మూడు (3) ఖాళీ స్టాంప్ పేపర్సు కవరుతో పాటు పడిపోయినవి. నేను బైపాస్ రోడ్డుకు దగ్గరలో గల జెరాక్స్ సెంటర్‌కు చేరుకుని కవరు చూడగా లేదు. వెంటనే నేను వచ్చిన మార్గంలో వెతుకుతూ ఇంజరం వరకు వెళ్లితిని. కాని సదరు ప్రామిసరి నోట్లు, స్టాంప్ పేపర్సుగల కవరు కనిపించలేదు. మార్గమధ్యలో కనిపించినవారిని అడిగితిని గాని నా ప్రయత్నములు సఫలం కాలేదు.

సదరు, నా తాలుకు పై తెల్పిన నా సంతకాలు గల తొమ్మిది ఖాళీ ప్రామిసరీ నోట్లను గాని, మూడు నా సంతకాలు చేసిన ఖాళీ రూ.100/- నాన్-జుడీషియల్ స్టాంప్ పేపర్సును తప్పుడు మార్గంలో ఉపయోగించుటకు ఎవరు ప్రయత్నములు చేసినను అవి నన్ను బైండ్ చేయజాలవు అని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సదరు ప్రామినరీ నోట్లు, స్టాంప్ పేపర్సు గల కవరు ఎవరికైననూ దొరికిన వెంటనే యీ దిగువ చిరునామా/ఎడ్రసుకు అందజేయవలసినదిగా లేదా తెలియజేయగలరని ప్రార్థన.

ఇట్లు,
రొట్టా గోవిందు,
S/o. పరదేశరావు
డోర్ నెం.9-1-129, యు.కే.వి.నగర్,
4వ క్రాస్ లైన్, యానాం, పాండిచ్చేరి.

తేది: 02-07-2018
స్థలం : యానాం

# రూ. 7,530 కోట్లతో పుదుచ్చేరి వార్షిక బడ్జెట్

యానాం : పుదుచ్చేరి వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి హోదాలో ముఖ్యమంత్రి వి నారాయణ సామి రూ. 7530 కోట్లతో పుదుచ్చేరి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. 2018-19 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 7530 కోట్ల మొత్తానికి కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చే స్వీయ నిధుల నుంచి రూ. 4570 కోట్లు, కేంద్ర ప్రభుత్వ సాయం కింద రూ. 1476 కోట్లు, వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల కింద రూ. 409 కోట్లు రానున్నట్లు సిఎం తెలిపారు. బహిరంగ రుణాల రూపేణా రూ. 1050 కోట్లు స్వీకరిస్తామని సభకు వివరించారు. జరిగిన కేటాయింపులో రూ. 1380 కోట్లు వడ్డీల రూపేణా చెల్లించవలసి ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న నియోజకవర్గాల అభివృద్ధి కి రూ. 50 లక్షలు అదనంగా ఇస్తామని ఈ యేడాది 6000 గృహాలు నిర్మిస్తామని యానాం లోని అడవిపాలం ప్రాంతంలో పంటల అభివృద్ధి కి రూ. 5.77కోట్ల నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు అంతా రేషన్ తీసుకునే వీలుగా ఆధారను అనుసంధానించి రేషన్ సరఫరాచేసే కొత్త పథకం ప్రవేశపెట్ట నున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి బడ్జెట్ ప్రసాంగం చదివేందుకు లేచినవెంటనే ప్రదాన ప్రతిపక్షమైన ఎన్‌ఆర్ కాంగ్రెస్, అన్నాడిఎంకెలు సభ నుండి వాకౌట్ చేసాయి. సంక్షేమ పథకాలు అమలుచేయలేని ప్రభుత్వానికి బడ్జెట్ ప్రవేశపెట్టె నైతిక హక్కు లేదని వారు విమర్శించారు. సభ జరుగుతుండగా తిరిగివచ్చిన అన్నా డిఎంకె పార్టీ సభ్యులు తమకు బడ్జెట్ కాపీలు ఇవ్వలేదని మళ్ళీ వాకౌట్ చేశారు. సమావేశానికి స్పీకర్ వి. వైద్యలింగం అధ్యక్షత వహించారు. ఈ సభలో మంత్రులు ఎ నమశ్శివాయం, మల్లాడి క్రిష్ణా రావు, ఎం. కందసామి, షాజ్‌హాన్, కమలకన్నన్, ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

## దేవాదాయశాఖ మంత్రిని కలసిన ఈవో జితేంద్ర, ట్రస్ట్ బోర్డు మెంబర్లు



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం అభివృద్ధి పనులపై చర్చించడానికి రాజమండ్రి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు దేవాదాయశాఖ మంత్రి కె.ఇ.కృష్ణ మూర్తి మర్యాదపూర్వకముగా దేవస్థానం కార్యనిర్వహణాధి కారి ఎమ్.జితేంద్ర మరియు దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్లు యడ్ల. బేతాళుడు(రాజా), పర్వత.రాజబాబు, సింగిల్ దేవి.సత్తిరాజు , మట్టె. సత్య ప్రసాద్, అవసరాల.వీర్రాజు, కొత్త.కొండబాబు తదితరులు కలిసారు.

# ఎకరానికి రూ. 10 వేలు పంట రుణాలు మంజూరుచేయాలి

యానాం: నియోజకవర్గంలోని ప్రతి రైతుకు ఎకరానికి రూ. 10 వేలు పంట రుణాలను ప్రభుత్వం మంజూరుచేసి రైతులను ఆదుకోవాలని దరియాలతిప్ప రైతు సంఘ అధ్యక్షులు మల్లాడి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం రైతులను ఆదుకొనేందుకు ఎకరాకు సంవత్సరానికి రూ. 8 వేలు పంట రుణాలు ఇవ్వనున్నట్లు ప్రకటించారన్నారు. మగాణి భూములకు తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్నవిధంగా యానాంలోని శివారు భూములు చౌడు భూములైన పంటపోలాలో పంట సాగు చేసేందుకు తొలకరికి రూ. 5 వేలు, దాల్వాకు రూ. 5 వేలు చొప్పున వ్యవసాయ శాఖ నుండి ఈ రుణాలు మంజూరుచేయాలన్నారు. పంటలు సరిగా పండక రైతు నష్టాల్లో కూరుకు పోతున్నాడని ప్రభుత్వం ఆదుకుంటే పంటలు పండించే అవకాశం కలుగుతుందన్నారు. పంటలు సరిగా పండకపోవడంతో రైతులు ఆక్వా సాగుపై దృష్టి పెట్టడం వలన పక్కనున్న పంట పోలాలు చౌడు భూములుగా మారిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. పంట పొలాలకు సరైన సాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. యానాంకు 30 క్యూసెకుల నీరు విడుదల అవ్వలసి ఉండగా 15 క్యూసెకుల నీరు విడుదల అవుతుందని దీంట్లో మంచినీటి చెరువులకు, ఆక్వా చెరువులకు తరలించడంవలన పంటపొలాలకు నీరు అందడం లేదన్నారు. దాల్వా సాగులో ఈ సమస్య మరింత జటిలంగా మారుతుందన్నారు. ఈ సమస్యలను నివారించేందుకు ఆడవిపాలం ఫ్రెంచిఛానల్ కాలువ వెడల్పుచేసి నీరు వచ్చేలా మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. రూ. 24 కోట్లతో లింకింగ్ ఛానల్ పనుల పూర్తి అయితే రైతులకు నీరు అందుతుందన్న ఆశాతో ఉన్నామన్నారు.

గతంలో రైతులకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలుపై గిఫ్ట్ రుణాలు ఇచ్చేదని నేడు అవి కనిపించడంలేదన్నారు. పుదుచ్చేరి ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు.

# సాహస వనితకి ఘన సన్మానం



విశాఖపట్నం : ప్రపంచ సమగ్రతకు, జాతీయ సమగ్రతకు 254 రోజులు ఐఎన్ఎస్ తరణి అనే బోటలో ఆరుగురు అమ్మాయిలు సుమారు 50000 వేల కిలో మీటర్లు ప్రయాణించి ఇటీవ మన నగరానికి విచ్చేసిన మన నగరవాణి లెఫ్టనెంట్ కమాండర్ పాతర్లపల్లి స్వాతికి ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం మరియు విశాఖ జిల్లా నాయీ బ్రాహ్మణ సేవా సంఘం తరుఫున ఘనంగా సత్కరించడం జరిగినది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరవ పైడిరాజు మాట్లాడుతూ ఇంతటి సాహసకార్యం చేసిన స్వాతిని కొనియాడారు. అలాగే స్వాతి మిగతా వారికి ఆదర్శం కావాలని కోరారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు చల్లపల్లి అప్పలరాజు మాట్లాడుతూ ఆమె చేసిన సాహసయాత్ర రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి తగిన ప్రోత్సాహకం ప్రకటించాలని కోరారు.

ఈ కార్యక్ర మంలో రాష్ట్ర కార్యదర్శులు కె. వెంకటరావు, దేవగుప్త రమేష్, ఉప్పుడు కృష్ణ మరియు నగర కార్యదర్శులు గండ్రెడ్డి సన్యాసిరావు, ఎ. సుబ్బారావు, కాలుకూరి నాగేశ్వరరావు, ఉప్పుడు సన్యాసిరావు, ఉపాధ్యక్షులు ఉప్పలపు చంటి మొదలగు పెద్ద సంఖ్యలో నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు మరియు బిసి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సాధన ద్వారా మనసు నియంత్రణ

యానాం : విద్యార్థులు సాదన ద్వారా మనసును నియంత్రించు కోవచ్చని తద్వారా జీవితాన్ని తమకు కావలసిన విధంగా మల్చు కోవచ్చని అమలాపురానికి చెందిన బ్రహ్మకుమారి స్వరూప అన్నారు. స్థానిక కామిశెట్టి వీధిలోని సీతా మందిరంలో యానాం ప్రాంతానికి చెందిన కళాశాలల విద్యార్థినిలకు వ్యక్తిత్వ వికాస శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యానాంలోని లయన్స్ ప్రతి నిధుల పి. ఉమామహేశ్వరరావు, ఎం. వీరనాగప్రసాద్, కె. రామ లింగేశ్వర వీరాజు, వి. నరేంద్ర, రమణశర్మ, రోటరీ క్లబ్ ప్రతినిధుల జి. బ్రహ్మనథం, బి. శక్తికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగిఉన్న వాహనాన్ని ఢీకొట్టిన ప్రైవేట్ వాహనం

తాళ్లరేవు: 216 జాతీయ రహదారిలో సొల్లంగి పప్పులమిల్లు సమీపంలో ఆగిఉన్న ఆర్టీసీ బస్సును యానాం వీరభద్రా సర్వీసు ప్రైవేట్ బస్సు ఢీకొట్టడంతో 13 మందికి స్వల్పగాయాలు అయ్యాయి. మంగళవారం ఉదయం కాకినాడ నుండి అమలాపురం వెళుతున్న ఆర్టీసీ బస్సు కొరంగి అభయారణ్యం వెళ్ళే రోడ్డు మార్గంలో జాతీయ రహదారి పక్కన ఆగి ఉండగా యానాం నుండి కాకినాడ వెళ్తును ప్రైవేట్ బస్సు అతివేగంగా వెళ్తు బస్సు ముందు భాగంలో ఢీకొట్టడంతో ఆర్టీసీ బస్సు ముందు భాగం నుజ్జునుజ్జు అయ్యింది. రెండు బస్సులలో ఉన్న ప్రయాణికుల 13 మందికి స్వల్పగాయాలు అవ్వగా స్థానికులు వారిని హుటాహుటిన కాకినాడ ఆసుపత్రికి తరలించారు. ప్రెవేట్ బస్సు డ్రైవర్ కాటాడి నరసింహమూర్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదుచేసి ఎస్‌ఐ మూర్తి ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

## పరామర్శించిన చినరాజప్ప



పెద్దాపురం: కాకినాడ రహదారిలో సాంబమూర్తి రిజర్వాయర్ వద్ద జరిగిన ఆటోని లారీ ఢీకొట్టిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మరణించి నట్లు సామర్లకోట పోలీసులు తెలిపారు. ఒక వివాహ వేడుకకు వెళ్ళి తిరిగివెళుతున్న సమయంలో వేగంగా వస్తన్న లారీ ఆటోని ఢీకొనడంతో ఆటోలో ఉన్న ఆరుగురు దుర్మరణపాలు కాగా కొంతమంది క్షతగాత్రులైనట్లు తెలిపారు. పెద్దాపురం ఏరియా ఆసుపత్రికి 4 మృతదేహాలు పోస్టుమార్టం తరలించగా, 2 మృతదేహాలు కాకినాడ జిజిహెచ్‌కి తరలించారు.

పెద్దాపురం పోస్టుమార్టంలో ఉన్న మృతులను ఉపముఖ్యమంత్రి, హోంమంత్రి చిన రాజప్ప సందర్శించి, మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అదేవిధంగా ఏరియా ఆసుపత్రిని పరిశీలించి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం మృతుల కుటుంబాలకు తగిన సహాయం చేస్తామని ఆయన తెలిపారు.

మృతులు సలాది నాగమణి (35), నక్కా లక్ష్మీ (30), నక్కా పండు (3), పెంకీ నాగేంద్ర (50) పెద్దాపురం పోస్టుమార్టంలో ఉండగ. నక్కా కమల (30), కూరాడ మంగ (38) మృత దేహాలు కాకినాడ జిజిహెచ్‌లో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ బొడ్డు బంగారుబాబు, మునిసిపల్ చైర్మన్ రాజాసూరిబాబురాజు, ఆత్మ చైర్మన్ రాము, ఆర్‌డిఒ వసంతరాముడు, ఎంఆర్‌ఒ బాలసుబ్రమణ్యం, డాక్టర్ రవికాంత్, డిఎస్‌పి సిహెచ్ రామారావు, సిఐ వైఆర్‌కె శ్రీనివాస్, ఎస్‌ఐ భగవాన్ పాల్గొన్నారు. ఆసుపత్రి మృతల బంధువులతో నిండిపోయింది. అందర్నీ విచారంలో ముంచినదని పలువురు ఆవేదన వ్యక్తంచేశారు.

# ఈనెల 8,9 తేదీలలో పాలిసెట్ తుది విడత కౌన్సిలింగ్

భీమునిపట్నం: పాలిసెట్ తుదివిడత కౌన్సెలింగ్ ఈనెల 8,9 తేదీలలో జరగనున్నట్లు ప్రిన్సిపాల్ పి.వి శ్రీనివాసరావు చెప్పారు. మొదటి విడత కౌన్సెలింగ్ లో భాగంగా గత నెల 17 నుంచి 23తేదీ వరకు ధృవీకరణ పత్రాల పరిశీలన జరిగినట్లు తెలిపారు. 20 నుంచి 25 వరకూ ఆప్షన్ల ఎంపిక, 28న ఎలాట్‌మెంట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. సోమవారంతో విద్యార్థుల రిపోర్టింగ్ సమయం పూర్తయిందని రిపోర్ట్ చేసిన విద్యార్థులు ఒరిజినల్ టి.సి తప్ప ఇతర ధృవీకరణ పత్రాలు ఇవ్వనవసరం లేదని చెప్పారు. ఈ తుది విడత కౌన్సెలింగ్ లో కళాశాల మార్పు కోసం ఎదురు చూస్తున్న విద్యార్థులు మార్పు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. గతంలో హాజరు కాని విద్యార్థులు ధృవీకరణ పత్రాలకోసం హాజరు కావచ్చని చెప్పారు. 10వ తరగతి ఉత్తీర్ణతతో పాలిసెట్ 2018లో అర్హత సాధించిన వారికి భీమిలి ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ డిప్లొమా ఇన్ కమర్షియల్ అండ్ కంప్యూటర్ ప్రాక్టీస్ కోర్సు కు అర్హులని చెప్పారు.డి. సి.సి.పి. విభాగపతి కె.శివకుమార్ మాట్లాడుతూ 3 ఏళ్ళ కాలవ్యవధి గల ఈ కోర్సు లో కామర్స్, కంప్యూటర్, టెక్నికల్ కోర్సులు ఉంటాయని తెలిపారు.

కోర్సులో భాగంగా ఆఖరి ఆరు నెలలు కాల వ్యవధితో పాటు వివిధ సంస్థలలో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ కోర్సు పూర్తి చేసినవారు అనేక ఉద్యోగాలలో స్థిర పడ్డారని ఆయన తెలిపారు. ఇంకా వివరా ల కోసం ప్రభుత్వ మహిళ పాలిటెక్నిక్ భీముని పట్నం కాలేజీలో గాని, లేదా కాలేజీ నంబర్ 9440106064ను సంప్రదించాలని కోరారు.

# భీమా పంపిణి




భీమునిపట్నం: భీమిలి జోన్ 23వవార్డులో మృతి చెందిన గంట్యాడ వెంకట ప్రసాద్ భార్య పద్మావతి కి చంద్రన్నభీమా తక్షణ సహాయం రూ.5 వేలరూపాయలు భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటా.నూకరాజు అందజేసారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గొలగాని.నరేంద్రకుమార్, టీడీపీ నాయకులు పెంటపిల్లి యోగి, మారోజు సంజీవ్,గిడుతూరి శ్రీనివాసరావు, అల్లిపిల్లి .కోదండ, రాజాగిరి.రమణ, గండిబోయిన. పోలిరాజు, భీమామిత్ర పి.వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అనాధల మధ్యలో పుట్టినరోజు

భీమునిపట్నం: అనాధల మధ్య,వుయ్ కేర్ యు సంస్థ సభ్యుల మధ్య నా పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని స్టూడెంట్ నాయుకులు బసవ.కృష్ణమూర్తి అన్నారు . తన పుట్టినరోజు వేడుకలు నవజీవన్ ఆశ్రమం లో పిల్లలమధ్యలో పుట్టినరోజు వేడుకలు. స్నేహితులు, ఇంట్లో బంధువులతోనూ జరుపుకుంటాం. కానీ ఇలాంటి వారి మధ్యలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు . సంస్థ కో ఆర్డినేటర్ వెంపాడ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వేడుకలు అందరూ జరుపుకుంటారు. కానీ ఏ వేడుకలు జరుపుకోలేని ఇలాంటి వారి మధ్యలో జరుపుకోవడం ఇంక ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు వెంకటలక్ష్మి, శివప్రసాద్, అప్పలకారు రెడ్డి,రాంబాబు, మేరీ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీహాలు నిర్మించాలని


## విశ్వబ్రాహ్మణులు ఎమ్మెల్యేకు వినతి



పిఠాపురం : పట్టణానికి చెందిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం నేతలు స్థానిక ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్.వర్మను కలిసి కమ్యూనిటీ హాలు నిర్మాణానికి సహకరించాలని విన్నవించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను సంఘం అధ్యక్షుడు వరదా శేషు కుమార్, ఉపాధ్యక్షుడు వీరవల్లి సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి యాంద్ర సదాశివాచార్యులు, ఉపకార్యదర్శి కె.వీరప్రసాద్, కోశాధికారి వంపోలు పద్మరాజుల అధ్వర్యంలో పలువురు విశ్వబ్రాహ్మణులు కమ్యూనిటీ హాలు ఆవశ్యకతను ఎమ్మెల్యేకు వివరించారు. సుమారు 500 విశ్వబ్రాహ్మణ కుటుంబాలు పట్టణంలో వివిధ వృత్తులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. పిఠాపురం పట్టణం పాదగయ క్షేత్రం ఎదురుగా ఉన్న శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం శిధిలావస్థకు చేరిందని ఒకే స్థలంలో ఆలయం నిర్మాణంతోపాటు కమ్యూనిటీ హాలును నిర్మించి ఆర్ధిక పరిస్థితితులతో సతమతమవుతున్న విశ్వబ్రాహ్మణ కుటుంబాలను ఆదుకోవాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలో చర్యలు గైకొంటానని హామీ ఇచ్చారు. అదే విధంగా మున్సిపల్ కమీషనర్, మున్సిపల్ ఛైర్మన్, పిఠాపురం తహశిల్ధార్‌లకు సైతం వినతి పత్రాలు అందజేశారు.

# ఛాంబర్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా

## అధ్యక్షుడు పడాల పాపిరెడ్డి



రావులపాలెం: వ్యాపారస్తులు అనునిత్యం ప్రజలకు చేరువవ్వాలని, రాజకీయాలకు అతీతంగా అన్ని ట్రేడ్ యూనియన్లు ఐకమత్యంతో వినియోగదారులకు సేవలు అందించాలని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనం నందు అధ్యక్షులు కర్రి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిధులుగా శాసన మండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, సభాధ్యక్షులుగా శాసన సభ్యులు చిర్ల జగ్గిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, డిసిఎమ్ఎస్ చైర్మన్ కె.వి.సత్యనారాయణరెడ్డిలు పాల్గొన్నారు. శాసనమండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వ్యాపార వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యల్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి సమస్యలు పరిష్కరిస్తానని, రాజకీయ పార్టీలకు అతీతంగా వ్యాపారులు ఐకమత్యంతో, నూతన వ్యాపార విధాన అవగాహనతో వినియోగదారులకు సేవలను అందించాలని కోరారు. శాసన సభ్యులు చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ గత 40 సం॥లుగా ఛాంబర్ ఐకమత్యంతో ఇటు వ్యాపార వర్గాలకు, అటు సామాజిక కార్యక్రమాలకు ముందుంటుందని, ఇక ముందు రాజకీయాలకు అతీంగా, సంఘటితంగా ఉండాలని, ఛాంబరులో ఏ సమస్య వచ్చినా తన వంతు సహాయ సహకారం అందిస్తానని అన్నారు. మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ కొత్తగా ప్రవేశ పెట్టిన జిఎస్‌టి విధానం అందరికీ పూర్తిగా అర్దమయ్యే వరకూ వ్యాపారులను ఏ ఇబ్బందులకు గురి చేయవద్దని అధికారులను కోరారు. డిసిఎమ్ఎస్ చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో ఐక్యతకు మారుపేరు రావులపాలెం ఛాంబర్ అని, రావులపాలెం ఛాంబర్‌లో సెలక్షనే తప్ప ఎలక్షన్ ఉండవని, ఛాంబర్ ఐకమత్యాన్ని అభినందించారు. సభలో పాల్గొన్న వక్తలు, ప్రముఖులు ఛాంబర్‌కు సేవలందించిన కర్రి సుబ్బారెడ్డిని సన్మానించారు. అనంతరం ఛాంబర్ అధ్యక్షులుగా పడాల పాపిరెడ్డి, ఉపాధ్యక్షులుగా కర్రి శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గునిశెట్టి నాగేంద్రరావు, సంయుక్త కార్యదర్శిగా మల్లూరి నీలకంఠ దుర్గారావు, కోశాధికారిగా కంకటాల వెంకటరత్నం (నాని)లతోపాటు 21 మంది ట్రేడ్ అధ్యక్షులను కార్యవర్గ సభ్యులుగా శాసనమండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం ప్రమాణ స్వీకారం చేయించారు. ఛాంబర్ అధ్యక్షులు పడాల పాపిరెడ్డి మాట్లాడుతూ ఛాంబర్‌లో అందరు సభ్యులు కలసిమెలసి సంఘటితంగా ఉండాలని, మనమంతా మన రావులపాలెం ఛాంబర్‌ను మరింత అభివృద్ధి చేసుకుందామని, మనమంతా నూతన వ్యాపారసరళితో వినియోగదారులుకు సేవలందించేందుకు మరింత కృషిచేసి అభివృద్ధిపథంలో పయనిద్దామని పిలుపునిచ్చారు. తనను ఛాంబర్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఛాంబర్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసారు. తాను అహర్నిశలు ఛాంబర్ అభివృద్ధికి కృషి చేస్తానని, ఛాంబర్ సభ్యులకు అన్ని వేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. వీరిని ట్రేడ్ సభ్యులు దుశ్శాలువాలతో, పూల దండలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌సి రూపశిల్పి డా॥ విక్టరి వెంకటరెడ్డి, ఎమ్‌పిపి కోట చెల్లయ్య, జెడ్‌పిటిసి సాకా ప్రసన్నకుమార్, సర్పంచ్ పోతుమూడి విజయలక్ష్మి, ఉప సర్పంచ్ కొవ్వూరి జగన్నాధరెడ్డి, కర్రి నాగిరెడ్డి, పోతంశెట్టి కనికిరెడ్డి, మల్లిడి కనికిరెడ్డి, సత్తి రామకృష్ణారెడ్డి, మన్యం భాస్కరరావు, మిల్లు రామయ్య, గొలుగూరి రత్నారెడ్డి, లైన్ కొవ్వూరి వెంకటరెడ్డి, రాజమండ్రి చాంబర్ అధ్యక్షులు దొండపాటి సత్యంబాబు, కార్యదర్శి గ్రంధి పిచ్చయ్య, ఉపాధ్యక్షులు రాజా, కొత్తపేట ఛాంబర్ అధ్యక్షులు నంబూరి రెడ్డియ్య, మన్యం సుబ్రహ్మణ్యేశ్వరరావు, మన్యం పర్వత వర్ధనరావు ఛాంబర్ సభ్యులు, అధ్యక్షులు, పూర్వపు ఛాంబర్ అధ్యక్షులు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డిసెట్ పరీక్షా ఫలితాల విడుదల



విశాఖపట్నం : 2018-19 విద్యా సంవత్సరానికి సంబంధించి డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట (డిఇఐఇడి) కి ప్రవేశ పరీక్షా ఫలితాలను మంగళవారం ఉదయం ఆంధ్రా యూనివర్శిటీ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు విడుదల చేశారు. సిడిని వెబ్ సైట్‌లో ఫలితాలను పొందవచ్చునన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ పరీక్షకు 52,936మంది హాజరు కాగా, 44,120 మంది ఉత్తీర్ణులయ్యారని అన్నారు. కృష్ణా, పశ్చిమ గోదావరి, శ్రీకాకుళం జిల్లాలు వరుసగా మూడు స్థానాలలో నిలిచినట్లు తెలిపారు.

రిజర్వేషన్ల వారీగా పర్సంటేజీలను పరిగణనలోకి తీసుకోవడం జరిగిందన్నారు. డిసెట్‌బ్లూ18 కౌన్సెలింగ్‌కు సంబంధించి ఎస్‌సిఇఆర్‌టి కాలేజీలకు జూలై 5న తేదీకి లిస్టులను ఖరారు చేస్తామన్నారు. 9న కౌన్సెలింగ్ నోటీసు ఇస్తామని, జూలై 11 నుంచి 22 వరకు మొదటి విడత కౌన్సెలింగ్ నిర్వహిస్తామని అన్నారు. రెండవ విడత కౌన్సెలింగ్ జూలై 30 నుండి ఆగస్టు 8 వరకు, స్పెషల్ కౌన్సెలింగ్ ఆగస్టు 14న నిర్వహిస్తామన్నారు.

భవిష్యత్తులో స్టాండర్డ్ లేని కళాశాలలను గుర్తించి వాటిని రద్దు చేయడం జరుగుతుందని అన్నారు. అన్ని కళాశాలలలో ఫాకల్టీని, సిబ్బందిని భర్తీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ సంధ్యారాణి, ఏయు ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ సోమనాథ్, డిఇఓ లింగేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జనసేనను కలిసిన దాడి

- ఘనంగా దాడి జన్మదిన వేడుకలు
- కార్యకర్తల సమక్షంలో కేక్ కటింగ్
- అభిమానుల ప్రత్యేక పూజలు
- జన్మదిన వేడుకలకు జనసేన అధినేత హాజరు



అనకాపల్లి : మాజీ మంత్రి దాడి వీరభద్రరావు జన్మదిన వేడుకలు మంగళవారం ఆయన నివాసం వద్ద ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ హాజరు కావడం ఇదే సందర్భంగా దాడిని పార్టీలోకి ఆహ్వానించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. అలాగే దాడి రాజకీయ చతురతన కొనియాడడంతో పాటు, వర్తమాన రాజకీయాలలో దాడి వంటి వారు ప్రాధాన్యతను పవన్ విశ్లేషించడంతో దాడి అభిమానులలో ఉత్సాహం ఉరకలెత్తింది. పార్టీలో చేరికపై, నిర్ణయాన్ని దాడి తన అనుచరులకు విడిచి పెట్టడం మరింత ఆనందాన్ని నెలకొల్పింది. ఇదిలా ఉండగా, దాడి జన్మదినోత్సవ సందర్భంగా అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, పెద్ద ఎత్తున దాడి నివాసానికి, ఉదయం చేరుకుని, శుభాకంక్షలు తెలియజేసారు. పూలమాలతో ముంచెత్తారు. ఉదయం నుండి, ఆయన నివాసం సందడిగా మారింది. పెదరామ దేవాలయం కళ్యాణ మండపంలో కార్యకర్తల సమక్షంలో ఆయన కేక్ కట్ చేసి, వేడుకలను ప్రారంభించారు. ఈసందర్భంగా అందరికి మిఠాయిలు పంపిణీ చేసారు. దాడి వీరభద్రరావు నాయకత్వం వర్ధిల్లాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసారు. గజ మాలలతో సత్కరించారు. అటు అధికారులు, ఇటు అనధికారులతో సంతబయలు ప్రాంతం కిటకిటలాడింది. అనకాపల్లి నియోజకవర్గ పరిధిలో కశింకోట, అనకాపల్లి మండలాలతో పాటు అనకాపల్లి పట్టణ ప్రాంతం నలుమూలల నుండి ఈ వేడుకలలో అభిమానులు పాల్గొన్నారు. అలాగే, ఆయన ఆయురారో గ్యాలతో ఉండాలని, పరమేశ్వరి పార్క్ వద్ద ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో శిలపరశెట్టి బాబీ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. కశింకోట ప్రభుత్వ ఆసుపత్రిలో వేగి దొరబాబు ఆధ్వర్యంలో పళ్లు, పాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కొణతాల మురళీ కృష్ణ, కొణతాల సత్యనారాయణ, మళ్లరాజా, కొణతాల మురళీకృష్ణ, మళ్ల లక్ష్మిప్రసాద్, యల్లపు శ్రీనివాసరావు, దొడ్డి రమణ, విల్లూరి రాజశేఖర్, కర్రి చినఅప్పలనాయుడు, కోరుకొండ రాఘవ, బొడ్డపాటి చినరాజారావు, మొల్లి రమణబాబు, జెర్రిపోతుల ధర్మారావు, దొడ్డి చంద్రశేఖర్, గుండా శ్రీరామ్, ఆరేపల్లి శ్రీనివాసరావు, మేడిశెట్టి సత్తిబాబు, కొణతాల గోపీకృష్ణ, నంబారి రమణయాదవ్, కొణతాల విజయ్, కాండ్రేగుల కృష్ణఅప్పారావు, వియ్యపు శ్రీనివాసరావుయాదవ్, భర్నికాన త్రినాధరావు, తదిరులు పాల్గొన్నారు.





# గ్రామ స్వరాజ్ యోజన లక్ష్యాలు చేరాలి

## ఈ నెల 31లోగా బ్యాంకర్లను ఆందశించిన జిల్లా కలక్టర్ ప్రవీణ్ కుమార్



విశాఖ సిటీ : నీతి అయోగ్ ద్వారా అమలు చేస్తున్న గ్రామ స్వరాజ్ యోజన పథకాల కోసం ఇచ్చిన లసలక్ష్యాలను బ్యాంకర్లు జూలై 31లోగా పూర్తిచేయాలని జిల్లా కలక్టఞ ప్రవీణ్ కుమార్ బ్యాంకర్లకు సూచించారు. మంగళవారం కలక్టరేట్ నందు ఎస్ఎల్‌బిసి., సర్కిల్ జనరల్ మేనేజర్ సి శివరామప్రసాద్ తో కలిసి బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. యాష్పిరేషన్ జిల్లాలలో భాగంగా విశాఖపట్నం నుండి 618 గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందని, ఈ గ్రామాలను 16 బ్యాంకులకు సర్దుబాటు చేస్తూ పిఎంజన్ ధన్ యోజన, సురక్ష బీమా యోజన్, జీవన జ్యోతి బీమా యోజన కింద లబ్ధిదారులను నమోదు చేసేందుకు లక్ష్యాలను నిర్ణయించామన్నారు. ఈ లక్ష్యాలను ఆయా బ్యాంకులు తప్పనిసరిగా నెల 31లోగా పూర్తి చేయాలన్నారు. బ్యాంకు వారీగా ఇచ్చిన లక్ష్యాలపై, సాధించిన ప్రగతిపై సమీక్షించారు. చంద్రన్న బీమా కింద నమోదైన లబ్ధిదారుల కోసం సర్వే జరుగుతుందని, ఈ పథకం చేరని వారిని గుర్తించి వారిని పై ఇన్సూరెన్స్ పథకాలలో చేర్పించాలన్నారు. ఈ జాబితాలను డిఆర్‌డిఎ వారి సహకాంతో పొందాలన్నారు. గ్రామాల్లో జనాభా వివరాలను సెక్రటరీల నుండి సేకరించి ప్రతీ ఒక్క కుటుంబం ఏ ఇన్సూరెన్స్‌లో వున్నారో చూడాలని, వారికి ఏ బ్యాంకులో ఖాతాలున్నాయో పరిశీలించి, జన్ ధన్ యోజన కింద ఖాతాలను తెరవాలన్నారు. పిఎంజిఎస్ వై కింద నమోదైన 17,652 మందిని చంద్రన్న బీమాలో నమోదు కావాలన్నారు.

ఎల్ఎల్‌బిసి కన్వీనర్ సిజిఎం శివరాం ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటికే 80 శాతం వరకూ ఖాతాలు, ఇన్సూరెన్స్‌లూ ఉన్నాయని, మిగిలిన 20 శాతమే లక్ష్యాలను చేరుకోవలసి ఉందని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గ్రాం స్వరాజ్ యోజన పథకాన్ని బ్యాంకర్లు బాధ్యతగా తీసుకుని పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా బ్యాంకు డిజిఎం ఇ. కోటిరెడ్డి, నేషనల్ ఇన్సూరెన్స్ జిఎం, విశాఖపట్నం జిఎస్ఎ ఇన్చార్జి ఇందు శర్మ, లీడ్ జిల్లా మేనేజర్ జేవిఎల్ మూర్తి, డిఆర్‌డిఎ ఎపిడి రామ్మోహన్, పలు బ్యాంకులకు చెందిన ప్రతినిధులు హాజరైనారు.

# కత్తి మహేశ్ అరెస్టు

## రాముడిపై అనుచిత వ్యాఖ్యలే కారణం

హైదరాబాద్: శ్రీరాముడిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సినీ విమర్శకుడు కత్తి మహేశ్‌ను బంజారాహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. మహేశ్ గత రెండు రోజుల క్రితం బంజారాహిల్స్‌లోని ఓ టీవీ ఛానెల్ చర్చ వేదికలో సీతారాములను కించపరిచేలా వ్యాఖ్యలు చేశారు. వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ టీవీ ఛానెల్ ముందు ఆందోళన విషయం తెలిసిందే. కత్తి మహేశ్‌పై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఆయనను అరెస్ట్ చేసినట్లు బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాస్ తెలిపారు.

# తాత్కాలిక డీజీపీల నియామకాలు చేపట్టొద్దు

దిల్లీ: పోలీసు వ్యవస్థలో సంస్కరణలో భాగంగా పోలీసుల నియామకంపై సుప్రీంకోర్టు మంగళవారం కొన్ని మార్గ దర్శకాలు జారీ చేసింది. ఇందులో భాగంగా ఏ పోలీస్ అధికారిని యాక్టింగ్ (తాత్కాలిక) డీజీపీగా నియమించుకోరాదని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిక ప్రాంతాలను ఆదేశించింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్ర నేతృత్వంలోని ధర్మాసనం ఈ ఆదేశాలను జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వాలు తమకు అనుకూలంగా ఉన్న వ్యక్తిని డీజీపీగా నియమించుకోరాదని సుప్రీం కోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. డీజీపీ పదవికాలం పూర్తవడానికి మూడు నెలలు ముందుగా.. తదుపరి డీజీపీ కోసం అర్హులైన సీనియర్ పోలీసు అధికారుల జాబితాను రాష్ట్రాలు యూపీఎస్సీకి పంపించాలని కోర్టు ఆదేశించింది. ఈ జాబితాను పరిశీలించిన అనంతరం యూపీఎస్సీ వారిలో నుంచి ముగ్గురిని ఎంపిక చేస్తుందని తెలిపింది. ఆ ముగ్గురిలో ఒకరిని రాష్ట్రాలు డీజీపీగా నియమించుకోవాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఒకసారి డీజీపీని నియమిస్తే ఆ వ్యక్తి తన పదవీకాలం పూర్తయ్యేంత వరకు డీజీపీగా కొనసాగాలని కోర్టు ఆదేశించింది.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750

# పి.డి.ఎస్ బియ్యం నిల్వలపై విజిలెన్స్ దాడులు

## అనధికారికంగా నిల్వ చేసిన రెండు టన్నుల పి.డి.ఎస్ బియాన్ని స్వాధీనం చేసుకున్న అధికారులు



విశాఖపట్నం : అనధికారికంగా పి.డి.ఎస్ బియాన్ని నిల్వ చేసిన ఇంటిపై విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అదికారులు మంగళవారం దాడులు నిర్వహించారు .

ఇందుకు సంబందించి విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డిఎస్పీ వివరాలు వెల్లడించారు .

ఈమేరకు మధురానగర్ సీతమ్మపేట ప్రాంతానికి చెందిన జి.శ్రీనివాసరావు స్థానికంగా కొంతమంది రేషన్ డీలర్ల వద్ద తక్కువ ధరకు ప్రభుత్వం సరపర చేస్తున్న పి.డి.ఎస్ బియాన్ని కొనుగొలు చేసి అనధికారికంగా నిల్వ చేస్తున్నాడన్న సమాచారం మేరకు విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ ఎస్పీ డి.కొటేశ్వరావు అదేశాలతో దాడులు నిర్వహించి అతడు అద్దెకు తీసుకున్న ఇంట్లో నిల్వ చేసిన రెండు టన్నుల పి.డి.ఎస్ బియాన్ని స్వాదీనం చేసుకుని పౌర సరపరల శాఖ అదికారులకు అప్పగించామన్నారు . అలాగే అనధికారికంగా పి.డి.ఎస్ బియాన్ని నిల్వ చేసిన జి.శ్రీనివాసరావు పై 6 ఎ కేసు నమోదు చేసామన్నారు. ఈ దాడుల్లో విజిలెన్స్ సి.ఐ శ్రీనివాసరావు , ఎస్ .ఐ రమేష్ , సివిల్ సప్లయి అదికారులు పాల్గున్నారు .

## బోనాల పండుగ నిర్వహణకు

# 15 కోట్లు విడుదల



హైదరాబాద్ : రాష్ట్ర అధికారిక పండుగ బోనాల ఉత్సవం ఈ నెల 15వ తేదీన ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో బోనాల పండుగ నిర్వహణ కోసం రూ. 15 కోట్లు విడుదలయ్యాయి. ఈ మేరకు దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. సీఎం కేసీఆర్ నిర్ణయానికి అనుగుణంగా నిధులు విడుదల చేశారు. జూలై 15న గోల్కొండ జగదాంబిక అమ్మవారికి బోనాల సమర్పణతో ఉత్సవం ప్రారంభం అవుతుంది. జూలై 29న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి బోనాలు సమర్పించనున్నారు. జూలై 30న సికింద్రాబాద్‌లో రంగం కార్యక్రమం నిర్వహించనున్నారు. అనంతరం ఆగస్టు 5న పాతనగరంలో బోనాలు జరగనున్నాయి.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

# విద్యతోనే సామాన్యుడు మాన్యుడౌతాడు
# గవర్నర్ నరసింహన్



హిమాయత్‌నగర్: సామాన్యుడిని మాన్యుడుగా చేసి, ప్రపంచానికి పరిచయం చేసేది విద్య అని, అయితే ఉన్నతస్థాయికి ఎదిగిన విద్యార్థి సామాజిక బాధ్యతను తెలుసుకొని మెలగాల్సిన అవసరం ఉందని రాష్ట్ర గవర్నర్ ఇ.ఎస్.ఎల్.నరసింహన్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం రవీంద్రభారతిలో తెలుగు విశ్వవిద్యాలయం 14వ స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో గవర్నర్ మాట్లాడుతూ.. మారిన పరిస్థితుల నేపథ్యంలో గురువును కూడా హాయ్ అని పలకరిస్తున్నారని, గొప్పకోసం ఆంగ్ల భాషలో మాట్లాడుతున్నారని చెప్పారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉన్నంత కాలం మాతృభాష ఉన్నతంగా ఉందని తెలిపారు. ఇంట్లో తల్లిదండ్రులే అన్యభాషలో మాట్లాడుతుంటే, పిల్లలకు తెలుగు ఎలా అబ్బుతుందని ప్రశ్నించారు. అందుకే ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మళ్లీ ఏర్పడాల్సి ఉందన్నారు. పిల్లలకు అది ఎంతో మంచిదని పేర్కొన్నారు. ఉన్నత విద్య, వివిధ కళల్లో విద్యను పూర్తిచేసుకున్న విద్యార్థులు, ఏదైనా ఒక గ్రామాన్ని దత్తత తీసుకొని, నేర్చుకున్న విద్యను అక్కడి ప్రజలకు చెప్పాలని సూచించారు. ముఖ్య అతిథిగా హాజరైన ద్రవిడ విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షులు ఆచార్య రవ్వా శ్రీహరి మాట్లాడుతూ.. తెలుగు విశ్వవిద్యాలయం నుంచి పట్టభద్రులైన వారు తెలుగులో పరిపాలనా వ్యవహారాలు, తెలుగులో విద్యాబోధన కొనసాగేందుకు తమవంతు కృషి చేయాలని సూచించారు. కర్ణాటక, తమిళ రాష్ట్రాలలో మాతృభాషను అమలు చేస్తున్న విధానం ఎంతో బాగుందన్నారు. మన రాష్ట్రంలోనూ కోర్టు తీర్పులు కూడా తెలుగులోనే వెలువడాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పేదలు కూడా తమకు ఆర్థిక స్తోమత లేకపోయినా, తమ పిల్లలను ఆంగ్ల మాధ్యమంలోనే విద్యాభ్యాసానికి ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. ఈ పరిస్థితి మారాలని చెప్పారు. తెలుగు పదాల నిఘంటువును తీర్చిదిద్దుతున్న తీరు బాగున్నా, ఇప్పటికీ అనేక పదాలు వాటిలో చేరలేదని పేర్కొన్నారు. భవిష్యత్తులో బృహన్నిఘంటువు అందుబాటులోకి వావాలని తెలిపారు.

అనంతరం తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య ఎస్వీ సత్యనారాయణ మాట్లాడుతూ.. ఇంకా వెలుగులోకి రాని తెలుగు కళారూపాలు, సంస్కృతి, భాషలకు సంబంధించిన మరిన్ని పరిశోధనలు కొనసాగుతున్నాయని చెప్పారు. వేడుకల్లో విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ అలేఖ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 106 మందికి పీహెచ్‌డీ, 79 మందికి బంగారు పతకాలు, 66మందికి ఎంఫిల్ ప్రదానం చేశారు.



నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో ఎన్టీఆర్ నూతన గృహ ప్రవేశాల మహోత్సవం వాల్ పోస్టర్ విడుదల చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గృహనిర్మాణ శాఖ పిడి



నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో సాక్షర భారత్ సిబ్బందిని ఆదుకోవాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు వినతిపత్రం అందజేశారు.



*విశాఖ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 41,42,67 వార్డులలో ఇటీవల కాలంలో మృతి చెందిన వారి యొక్క కుటుంబ సభ్యులను పరామర్శించి ఆ కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన విశాఖ YSRCP అధ్యక్షుడు డా:వి జయ ప్రసాద్ మళ్ళ మాజీ MLA, విశాఖ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త.*

# తాగుతూ... దొరికిపోయాను: రవిశాస్త్రి



దిల్లీ: అండర్-19 క్రికెట్ ఆడే సమయంలో ఒకసారి బీర్ తాగుతూ ఇన్‌ఛార్జ్‌కి దొరికిపోయినట్లు భారత మాజీ క్రికెటర్ రవిశాస్త్రి తెలిపారు. భారత క్రికెటర్‌గా, జట్టు మేనేజర్‌గా, కామెంటేటర్‌గా.. రవిశాస్త్రి ఎన్నో కీలక బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం టీమిండియా ప్రధాన కోచ్‌గా ఉన్న శాస్త్రి తాను క్రికెట్ ఆడే సమయంలోని కొన్ని అనుభవాలను అభిమానులతో పంచుకున్నారు.

బాగా ఆడాలి.. ఆ తర్వాత పార్టీ చేసుకోవాలి. ఇది మొదటి నుంచి నా సిద్ధాంతం. అండర్-19 క్రికెట్ ఆడే సమయంలో ఒకసారి ఏం జరిగిందంటే.. నేను బీర్ తాగుతుంటే ఇన్‌ఛార్జ్ చూశాడు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని చెప్పి నా చేతిలో ఉన్న సీసాను తీసుకున్నాడు. అప్పటికి సీసా సగం మాత్రమే ఖాళీ అయ్యింది. నేను ఏమాత్రం భయపడకుండా ఆయన్ని పిలిచి సీసాను తీసుకున్నాను. మిగిలి ఉన్న మందును గ్లాసులో పోసుకుని ఖాళీ సీసా ఇచ్చి తీసుకుని వెళ్లమన్నాను. ఆ తర్వాత రోజు ఊహించినట్టుగానే నాకు సమన్లు అందాయి. అప్పుడు వారితో ఒకటే అన్నాను. నేను ఎంతగానో గౌరవించే నా తండ్రితో కలిసి మందు తాగుతా. మందు తాగిన ప్రభావం ఎప్పుడైనా మైదానంలో కనిపిస్తే.. అప్పుడు నన్ను బయటకు పంపించండి. అంతేకానీ, ఆ కారణంతో నన్ను బయటకు పంపడం సరికాదు. ఇప్పుడు నేను మైదానంలో ఆడగలను అని అన్నట్లు శాస్త్రి తెలిపాడు.

ధోనీ సేనే ఎక్కువ ఒత్తిడి ఎదుర్కొంది

1983 ప్రపంచకప్ కంటే 2011 ప్రపంచకప్‌లో భారత్ ఎక్కువ ఒత్తిడి ఎదుర్కొంది. ఎందుకంటే 1983లో టీవీలు అంతగా లేవు. 2011తో పోలిస్తే క్రికెట్ చూసేవాళ్లు తక్కువే. అంతేకాదు అప్పుడు ప్రపంచకప్ ఇంగ్లాండ్‌లో జరిగింది. 2011లో భారత్‌లో జరిగింది. ఇవన్నీ చూసుకుంటే 1983 కంటే 2011లోని ధోనీ సేనే ఎక్కువ ఒత్తిడి ఎదుర్కొంది. అయినప్పటికీ ఏమాత్రం తలొగ్గకుండా విజేతగా నిలిచింది.

గుండప్పతో కలిసి ఆడాలన్నది నా కల1970, 80ల్లో గుండప్ప విశ్వనాథ్ ఎందరికో ఆదర్శం. 30 లేదా 40 పరుగులు చేయడానికి ఆటగాళ్లు ఇబ్బంది పడే మైదానాల్లో గుండప్ప శతకం నమోదు చేసేవాడు.

# రాహుల్.. నా హీరో: సిద్ధార్థ్

హైదరాబాద్: భారత్ క్రికెట్ వాల్ రాహుల్ ద్రవిడ్‌కు అరుదైన ఘనత దక్కింది. ఆయన ఐసీసీ క్రికెట్ హాల్ ఆఫ్ ఫేమ్‌లో చోటు సంపాదించారు. భారత్ నుంచి ఈ ఎలైట్ జాబితాలో చోటు సంపాదించిన ఐదో ఆటగాడు ద్రవిడ్. గతంలో బిషన్‌సింగ్ బేడీ, సునీల్ గావస్కర్, కపిల్‌దేవ్, అనిల్ కుంబ్లే హాల్ ఆఫ్ ఫేమ్‌లో చోటు సంపాదించారు. ఈ నేపథ్యంలో సినీ నటుడు సిద్ధార్థ్ ట్వీట్ చేశారు. తమలాంటి చాలా మందికి రాహుల్ స్ఫూర్తిదాయకమని చెప్పారు. నా హీరో.. మీరు క్రికెట్ ప్రపంచంలోకి రాకముందు నుంచే మిమ్మల్ని ఫాలో అవుతున్నా. మీరు విరమణ పొందిన తర్వాత కూడా మిమ్మల్ని ఫాలో అవుతున్నా.

ఓ క్రికెటర్‌గా మీ నైపుణ్యం, మానవత్వంతో మాలాంటి చాలా మంది జీవితాల్లో మార్పు తీసుకొచ్చారు. మీకు అంతా మంచే జరగాలని కోరుకుంటున్నా అని సిద్ధార్థ్ ట్వీట్ చేశారు.

# ఉత్తర నియోజకవర్గ సమావేశం





విశాఖపట్నం : ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కె.కె.రాజు అధ్యక్షతన మంగళవారం పార్టీ కార్యాలయంలో ఆత్మీయ సమావేశం జరిగినది, ఈ కార్యక్రమంలో పార్టీ సిటీ అధ్యక్షుడు మళ్ళా విజయప్రసాద్, పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త ఎం.వి. వి. సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శ సనపల చంద్రమౌళి, యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ, మహిళా అధ్యక్షులు గరికిన గౌరి మరియు జిల్లా నాయకులు హాజరవగా ఈ సమావేశానికి నియోజకవర్గ లో గల వార్డు ఆద్యుక్షులు, మాజీ కార్పొరేటర్లు, అనుబంధ సంఘాల ఆద్యుక్షులు సభ్యులు కార్యకర్తలు అధికముగా హాజరయారు ఈ సందర్భంగా పార్టీ ఆద్యుక్షులు మళ్ళా విజయ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త , బూత్ స్థాయి, వార్డు స్థాయి నాయకులు కష్టపడి పనిచేసి 2019 ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేసి మీయొక్క మీ ఏరియా మీ సత్తా ఏమిటో అలాగే పార్టీ యొక్క సత్తా ఏమిటో చూపించి మన జగన్ అన్నను జఎ ని చేయాలనారు, నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు మాట్లాడుతూ పార్టీలో అందరం కలిసికట్టుగా వుంటూ పార్టీ విజయానికి సైనికునలా ప్రతీ వార్డు ప్రెసిడెంట్, బూత్ ప్రెసిడెంట్, కార్యకర్తలు పనిచేసినపుడే మనకు మంచి గుర్తింపు వస్తుంది అన్నారు. ఈ సందర్భంగా ఉత్తర నియోజకవర్గ వర్గ నాయకులను, కార్యకర్తలను పార్లమెంట్ సమన్వయకర్త ఎం.వి.వి.సత్యనారాయణకు పరిచయం చేశారు.

## వైసిపి అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలిగా లక్ష్మీరమణమ్మ

రోలుగుంట : మండలంలోని రోలుగుంట గ్రామ సర్పంచ్ పోతల లక్ష్మీరమణమ్మను వైసిపి అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలిగా నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరణం ధర్మశ్రీ ఉత్తర్వులు జారీ చేశారు. రోలుగుంటకు చెందిన రమణమ్మ ఉన్నత చదువులు చదువుకొని మంచి రాజకీయ అనుభవం ఉండటంతో కరణం ధర్మశ్రీ ఆమె పేరును ఖరారు చేశారు.

అలాగే ఈమె భర్త వైసిపి మండల అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు.

ఈ సందర్భంగా రమణమ్మ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తనకు అప్పగించిన పదవి ఎంతో బాధ్యతో కూడుకుందన్నారు.

దీనికి న్యాయం చేస్తామన్నారు.

# రికార్డు పనులను వేగంగా పూర్తి చేయాలి

నర్సీపట్నం : డివిజన్లోని రెవెన్యూ కార్యాలయాల్లో రికార్డు పనులను మరింత వేగంగా పూర్తి చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారి వి.విశ్వేశ్వరరావు తహశీల్దార్‌లను ఆదేశించారు. మంగళవారం ఉదయం కార్యాలయంలో డివిజన్‌లోని మండలాల తహశీల్దార్‌లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నోషనల్ ఖాతాలు, 22 ఏ, వన్ టైం కన్వర్షన్, ఆధార్ సీడింగ్, డీమ్డ్ మ్యుటేషన్స్, ధ్రువ పత్రాల జారీ మొదలైనవన్నీ సకాలంలో పూర్తి చేయాలన్నారు. పనిలో సమస్యలు ఎదురైతే తక్షణం తనకు తెలియజేయాలన్నారు. కార్యాలయ సిబ్బందితో క్రమశిక్షణా యుతంగా పనులు చేయిస్తూ ఉండాలి అని, విధినిర్వహణలో అలసత్వం వహించిన వారిపై తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. తహశీల్దార్‌లు అన్ని సబ్జెక్టుల పైన అవగాహన కలిగి ఉండాలన్నారు.

సిటిజన్ చార్టర్ ప్రకారం పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. లేనట్లైతే తగిన చర్యలు తీసుకోక తప్పదు అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్‌లు అప్పలనాయుడు, అంబేద్కర్, రాణి అమ్మాజీ, కనకారావు, శ్రీనివాసరావు, డిటి తిరుమలబాబు తదితరులు పాల్గొన్నారు.

